


www.aksharamtelugudaily.com

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

గురువారం 20 జూన్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 91 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

అప్పులు తెస్తం అభివృద్ధి చేస్తం




## వ్యవసాయాభివృద్ధికి ఎప్పుడూ
# అండగా నిలవాలి

- బ్యాంకర్లకు సామాజిక, మానవీయ కోణం ఉండాలి
- నిరుపేదలు, మధ్యతరగతి వర్గాలకు రుణాల్లో ముందుండాలి
- బ్యాంకర్ల వార్షిక రుణప్రణాళిక ఆవిష్కరించిన డిప్యూటీ సీఎం భట్టి
- హరీష్ రావు వ్యాఖ్యలపై ఆగ్రహం




**హైదరాబాద్, జూన్19**
దేశంలో తెలంగాణ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్‌లోని ఓ హోటల్‌లో నిర్వహించిన 41వ రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయాధారిత పరిశ్రమలు, సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ పార్కుల అభివృద్ధికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అర్బన్, సెమీ అర్బన్, గ్రామీణ ప్రాంతాలను క్లస్టర్లుగా విభజించి అభివృద్ధి చేస్తామన్నారు. ధాన్యం, మొక్కజొన్న పంట ఉత్పత్తులకు డిమాండ్ రాబోతుందన్నారు. బ్యాంకర్ల వార్షిక రుణప్రణాళిక ఆవిష్కరించారు. బ్యాంకర్లకు సామాజిక, మానవీయ కోణం ఉండాలన్నారు. పెట్టుబడులకు స్వర్గధామం హైదరాబాద్ అన్నారు. బ్యాంకర్స్ కు పాజిటివ్ దృక్పథం లేకపోతే ఏ రాష్ట్రం అభివృద్ధి చెందదు అన్నారు. నిరుపేదలు, మధ్యతరగతి వర్గాలకు రుణాలు ఇచ్చేందుకు బ్యాంకర్లు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణంతో తెలంగాణ రూపురేఖలు మారిపోతున్నాయన్నారు. వ్యవసాయ, పారిశ్రామిక రంగాల అభివృద్ధితో ఈ రాష్ట్రం అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ పడనుందన్నారు. వ్యవసాయరంగానికి సంబంధించి చెల్లింపుల్లో రాష్ట్ర ప్రభుత్వం రూపాయి కూడా పెండింగ్‌లో పెట్టదన్నారు. ఆయిల్ పామ్ సాగుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల ప్రోత్సాహాలు అందిస్తుందన్నారు. సూక్ష్మ, మధ్యతరహ పరిశ్రమలకు ఎక్కువ రుణాలు ఇవ్వాలని అన్నారు.అత్యధిక జనాభాకు ఉపాధి కల్పించేవన్నారు. బలహీన వర్గాలకు విరివిగా రుణాలు ఇస్తేనే రాష్ట్రం సమగ్ర అభివృద్ధి చెందుతుందన్నారు. మహిళా సంఘాల ఆర్థిక అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రాష్ట్రంలో మిగులు విద్యుత్తు ఉంది.. రెప్పపాటు కూడా కరెంటు కోతలు లేవన్నారు. రాబోయే

➤ మిగతా 2వ పేజిలో..

## జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు
# త్వరలోనే పాలసీ

- హైదరాబాద్ సొసైటీ సభ్యులకు ఇళ్ల స్థలాలు
- అక్రిడిటేషన్ కార్డుల గడువు మూడు నెలలు పొడిగింపు
- రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి




**ఖమ్మం, జూన్19**
గడిచిన పదేళ్లలో పత్రిక స్వేచ్ఛను హరించారని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జర్నలిస్టులను గత ప్రభుత్వం విపరీతంగా ఇబ్బందులు పెట్టిందని గుర్తు చేశారు. గతంలో కేసిఆర్ జర్నలిస్టులతో హిప్నాటిజం చేశారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం, రాజశేఖర్ రెడ్డి మాత్రమే జర్నలిస్టులకు మేలు చేశారని చెప్పారు. మార్పు కావాలని ప్రభుత్వాన్ని ఎన్నుకున్న మనమే అన్ని సాధించుకుంటామన్నారు. యుద్ధ ప్రాతిపదికన జర్నలిస్టులకు భూములు స్వాధీనం చేస్తామని తెలిపారు. ఖమ్మంలో

➤ మిగతా 2వ పేజిలో..

## 21న తెలంగాణ
# కేబినేట్ భేటీ

రుణమాఫీ తదితర అంశాలపై చర్చ

**హైదరాబాద్, జూన్19**
తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు ఆగస్టులో రుణమాఫీ చేయాలన్న టార్గెట్ పెట్టుకున్న ప్రభుత్వం ఆ దిశగా కార్యచరణ వేగవంతం చేసింది. ఓవైపు నిధుల సమీకరణ చేస్తూనే... మరోవైపు అర్హులను తేల్చే పనిలో పడింది. ఇప్పటికే దీనిపై అధికారులు ఓ కార్యచరణ సిద్ధం చేశారని తెలుస్తోంది. వీటిపై నిర్ణయం తీసుకునేందుకు 21 రాష్ట్ర మంత్రి మండలి సమావేశం కానుంది. 21న

➤ మిగతా 2వ పేజిలో..

## కాశ్మీర్‌లో అంతర్జాతీయ
# యోగా డే

- దాల్ సరస్సు ఒడ్డున యోగా వేడుకలు
- 7వేలమందితో కలసి యోగాలో పాల్గొననున్న ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, జూన్19 :**
జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని కాశ్మీర్‌లో జరుపుకోవాలని ప్రధాని మోడీ నిర్ణయించారు. ఈ మేరకు ఆ రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా ఏర్పాట్లు చేస్తోంది. యోగాడేను ఘనంగా నిర్వహించేందుకు కేంద్ర

➤ మిగతా 2వ పేజిలో..

## నాకు పదవి కరీంనగర్
# ప్రజల భిక్ష

దేశం కోసం తన అధికారాన్ని ఉపయోగిస్తా.. కరీంనగర్‌లో మంత్రి బండి సంజయ్

**కరీంనగర్, జూన్19**
తనకు కేంద్ర మంత్రి పదవి రావడం కరీంగనగర్ ప్రజలు పెట్టిన భిక్ష అని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తొలిసారి ఆయన తన సొంతగడ్డ కరీంనగర్ కు వచ్చారు. ఈ సందర్భంగా కరీంనగర్ నేలకు సాష్టంగ ప్రణామం చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కార్యకర్తల కృషితోనే తాను కార్పొరేటర్ స్థాయి నుంచి కేంద్ర మంత్రి వరకు ఎదిగానని చెప్పారు. కేసీఆర్

➤ మిగతా 2వ పేజిలో..



## 24న ఏపి
# కేబినేట్ భేటీ

పలు అంశాలపై చర్చించే అవకాశం.. 21న అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం

**అమరావతి, జూన్19**
ఏపీలో కొత్త ప్రభుత్వ కొలువుదీరిన తర్వాత తొలి కేబినెట్ భేటీకిముహూర్తం ఖరారైంది. ఈ నెల 24న సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఉదయం 10 గంటలకు మంత్రివర్గం భేటీ కానుంది. ఈ మేరకు కేబినెట్ సమావేశంలో చర్చించాల్సిన అంశాలపై ప్రతిపాదనలు పంపాలని అన్ని ప్రభుత్వ శాఖలకు సర్కారు ఆదేశాలు జారీ చేసింది. ఈ నెల 21న సాయంత్రం 4 గంటల్లోపు ప్రతిపాదనలు పంపాలని స్పష్టం చేసింది. ఈ క్రమంలో సీఎం సంతకాలు చేసిన డీఎస్సీ పోస్టుల భర్తీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, అన్నా క్యాంటీన్ల ఏర్పాటు వంటి నిర్ణయాలను ఆమోదించనున్నట్లు తెలుస్తోంది. మరోవైపు, నూతన మంత్రులు ఒక్కొక్కరుగా బాధ్యతలు స్వీకరిస్తున్నారు. సచివాలయాల్లో తమకు కేటాయించిన బ్లాకుల్లో బాధ్యతలు స్వీకరిస్తున్నారు. బుధవారం డిప్యూటీ సీఎం, మంత్రిగా జనసేనాని పవన్ కల్యాణ్, హోంమంత్రిగా వంగలపూడి అనిత తమ ఛాంబర్లలో బాధ్యతలు స్వీకరించారు. ప్రత్యేక పూజల అనంతరం బాధ్యతలు చేపట్టగా.. వారికి నేతలు, సిబ్బంది అభినందనలు తెలియజేశారు. అలాగే, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రిగా పయ్యావుల కేశవ్ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై

➤ మిగతా 2వ పేజిలో..

## డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్
# బాధ్యతల స్వీకరణ



ఇంద్రకీలాద్రి పండితుల వేదాశీర్వచనం

**అమరావతి, జూన్19**
ఏపీ డిప్యూటీ సీఎంగా జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ బాధ్యతలు స్వీకరించారు. విజయవాడ క్యాంప్ కార్యాలయంలో

➤ మిగతా 2వ పేజిలో..

## ఇంటర్ పుస్తకాలు
# అందకపోవడం శోచనీయం

కాలేజీలు తెరిచి 19 రోజులైనా శ్రద్ధ లేదు.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శలు

**హైదరాబాద్, జూన్19**
రాష్ట్రంలో జూనియర్ కళాశాలలు ప్రారంభమై 19 రోజులు అవుతున్నా ఇప్పటి వరకూ పాఠ్యపుస్తకాలు అందించకపోవడంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు స్పందించారు. ఈ అంశంలో ప్రభుత్వం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ఈ మేరకు బుధవారం ఉదయం ఎక్స్ వేదికగా ట్వీట్ పెట్టారు. ప్రజా పాలన అని ప్రచారం చేసుకునే ఈ ప్రభుత్వానికి విద్య మీద, విద్యార్థుల భవిష్యత్తు మీద ఉన్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనం అని అన్నారు. 422 జూనియర్ కాలేజీల్లో లక్షా 60 వేల మంది పేద, బలహీన వర్గాల విద్యార్థులు

➤ మిగతా 2వ పేజిలో..

## కేజ్రీవాల్ కస్టడీ 3
# వరకు పొడిగింపు

- వందకోట్లు డిమాండ్ చేసినట్లు ఆధారాలున్నాయన్న ఇడి

**న్యూఢిల్లీ, జూన్19**
ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ జ్యుడీషియల్ కస్టడీని కోర్టు జూలై 3 వరకు పొడిగించింది. మద్యం కుంభకోణంలో అరెస్టయిన కేజ్రీవాల్ రెగ్యులర్ బెయిల్ కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు విచారించింది. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయనను కోర్టు ముందు హాజరు పరిచారు. సీఎం అరవింద్ కేజ్రీవాల్ రూ.100 కోట్లు డిమాండ్ చేసినట్లుగా ఆధారాలు

➤ మిగతా 2వ పేజిలో..

## అనుమానాస్పద స్థితిలో యువతీ అదృశ్యం

**కుత్బుల్లాపూర్/**



అనుమానాస్పద స్థితిలో ఓ యువతి కనబడకుండా పోయిన సంఘటన సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం, కుత్బుల్లాపూర్ ,సూరారం లోని ఆర్ జి కె ,బ్లాక్ నంబర్ 57, రూమ్ నెంబర్ 17లో నరియా నాయక్ అనే వ్యక్తి తన కుటుంబంతో నివాసం ఉంటున్నాడు. ఇదే క్రమంలో జూన్ 13వ తేదీన నరియా నాయక్ అతని భార్య, అతని కుమారుడు నునావత్ సురేష్ కలిసి రోజువారి పనులకు వెళ్లిపోయారు.డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్న తన కుమార్తె సంధ్య ఇంట్లోనే ఉంది.కుటుంబ సభ్యులు సాయంత్రం 6 గంటలకు పని నుండి ఇంటికి వచ్చి చూసేసరికి సంధ్య ఇంట్లో కనిపించలేదు,ఇంటికి తాళం వేసి ఉంది.ఆమె కోసం చుట్టుపక్కల ప్రాంతాల్లో, బంధువులు,స్నేహితుల వద్ద వెతికినా ఎటువంటి ఆచూకీ తెలియలేదు.యువతి సోదరుడు నునావత్ సురేష్ సూరారం పోలీస్ స్టేషన్ కి వెళ్లి తమ సోదరి కనిపించడం లేదని,తమకు కరావత్ సురేష్ అనే వ్యక్తి పైన అనుమానం ఉందని ఇదివరకు తనపై పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ కూడా ఇచ్చామని తెలిపాడు.తన సోదరి ఎత్తు 5 అంగుళాలు, తెలుపు రంగు,బంజారా, తెలుగు,హిందీ భాషలు మాట్లాడగలదని తెలుపుతూ, కరావత్ సురేష్ అనే వ్యక్తి పై చట్టరీత్యా తగిన చర్య తీసుకొని సోదరి సంధ్యను తమకు అప్పగించాలని కోరుతూ సూరారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న సీఐ.వెంకటేశ్వర్లు దర్యాప్తు చేస్తున్నారు.


## బాలానగర్ నూతన డిసిపిగా సురేష్ కుమార్ ఐపీఎస్

**కూకట్పల్లి/( :**




సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని బాలానగర్ జోన్ డిసిపిగా సురేష్ కుమార్ ఐపిఎస్ నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా బుధవారం నాడు, అడిషనల్ డీసీపీ లు,ఏసీపిలు,సీఐలు,ఎస్ ఐ లు ఆయనను పూలమాలలతో సత్కరించి, సాదరంగా ఆహ్వానించారు. అనంతరం, అధికారులతో కలిసి డీసీపీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శాంతి భద్రతలను కాపాడటమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, విధి నిర్వహణలో నిరంతరం క్రమశిక్షణతో పని చేస్తూ,ప్రజలకు అందుబాటులో ఉంటూ, అవసరమైన సేవలందించాలని అన్నారు. అధికారులకు,సిబ్బందికి తగిన సూచనలు అందించారు.

## సాంఘిక సంక్షేమ గురుకుల, కస్తూరిభా గాంధీ పాఠశాలలో ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే కడియం



**జఫర్గడ్ /** నియోజకవర్గంలో నాణ్యమైన విద్య,మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యమని మాజీ ఉప ముఖ్య మంత్రి, స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి అన్నారు.బుధవారం రోజున జాఫరగడ్ మండల కేంద్రంలోని కస్తూరిభా గాంధీ, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలను స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులను, కంప్యూటర్ ల్యాబ్ రూమ్, వంట గదులను పరిశీలించారు. పాఠశాలలోని వసతులతో పాటు నాణ్యమైన భోజనం అందుతుందా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలలో ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఉపాధ్యాయులకు చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో నాణ్యమైన విద్యా, మెరుగైన వైద్యం, ప్రతీ ఎకరాకు సాగు నీరు అందించాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామని అన్నారు . అందులో భాగంగానే గురుకులాలు, కస్తూరిభా గాంధీ, మాడల్ స్కూల్, జిల్లా పరిషత్ హై స్కూల్ లలో విద్యార్థులకు కనీస వసతులు కల్పించడానికి, పాఠశాలల వారీగా సమస్యలను తెలుసుకునేందుకే తనిఖీలు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ నెల 21న జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జనగామ జిల్లా పరిధిలోని 5మండలాల గురుకులాలు, కస్తూరిభా గాంధీ, మాడల్ స్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్స్, ప్రధాన ఉపాధ్యాయులు, స్పెషల్ ఆఫీసర్లతో ఉదయం 10:30గంటలకు సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాద్యురాల్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కాశ్మీర్‌లో అంతర్జాతీయ యోగా డే

**మొదటిపేజీ తరువాయి..** ప్రభుత్వం ముమ్మర ఏర్పాట్లు చేస్తోంది. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జమ్మూకశ్మీర్‌లో నిర్వహించనున్న కార్యక్రమంలో పాల్గొననున్నారు. దాల్ సరస్సు ఒడ్డున మోదీ యోగా చేయనుండగా.. ఆ కార్యక్రమంలో దాదాపు ఏడు వేల మంది పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నారు. వీటిని పర్యవేక్షించిన జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా.. యోగా డే సందర్భంగా మోదీ కశ్మీర్ లోయకు రావడంపై హర్షం వ్యక్తం చేశారు. కశ్మీర్ ప్రజలతో మోదీకి మంచి అనుబంధం ఉంది. అందుకే ఆయన ఇక్కడికి రావాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది.

# వ్యవసాయాభివృద్ధికి ఎప్పుడూ అండగా నిలవాలి

**మొదటిపేజీ తరువాయి..** రోజుల్లో పెద్ద ఎత్తున పరిశ్రమలు వచ్చిన విద్యుత్ సరఫరాకు ఇబ్బంది ఉండదన్నారు. త్వరలో రాష్ట్ర ప్రభుత్వం కొత్త విద్యుత్ పాలసీని తీసుకురాబోతోందన్నారు. దేశ సంపద అన్ని వర్గాలకు సమానముగా పంచాలనేది రాహుల్ గాంధీ ఆలోచన అన్నారు. ఉమ్మడి కుటుంబం మాదిరిగా జాతి ఐక్యంగా ఉండాలని రాహుల్ గాంధీ విధానమన్నారు. అదే జాతికి ఆయన పిలుపు నిచ్చారన్నారు. దేశ సంపద అందరికి పంచాలని రాహుల్ గాంధీ విధానం అన్నారు. పెట్టుబడి దారులకు పంచడం బీజేపీ విధానమని కీలక వ్యాఖ్యలు చేశారు. బడుగు బలహీన వర్గాలకు సంపదలో వాటా.. అధికారం లో వాటా ఉండాలి అనేది కాంగ్రెస్ విధానమని తెలిపారు. పెద్ద ప్రాజెక్టులు టెక్నీకల్ నాలెడ్జి ఉన్న వాళ్ళు కట్టాలన్నారు. వాళ్ళు కాదు నేనే కడతా అని కేసీఆర్ కడితే కాళేశ్వరం కూలిపోయిందన్నారు. పనిలేని వాళ్ళు కొందరు పనికి మాలిన మాటలు మాట్లాడతారి మండిపడ్డారు. పని లేక గాడిద పళ్ళు తోమారు అనే వాళ్ళు.. ఇప్పుడు అదే మాటలు మట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం గురించి నిపుణులు సలహాలు మేరకు పనులు చేస్తామన్నారు. మేము చేసిన అప్పులో.. అప్పుల కోసం కట్టినవే ఎక్కువ అన్నారు. 36 వేల కోట్లు అప్పులకు కట్టిన్నామని తెలిపారు. బడ్జెట్ లో పొందుపరిచిన మేరకు అప్పులు తెస్తున్నారు. కేంద్ర బడ్జెట్ సమావేశాలు ఎప్పుడు అనేది చూస్తున్నామని తెలిపారు. దాని ఆధారంగా బడ్జె పెడతామన్నారు. జగదీశ్ రెడ్డి నే.. జ్యుడీషియల్ విచారణ అడిగారని తెలిపారు. మేము ప్రజాస్వామ్యం నమ్మే వాళ్లుగా? విచారణకు అదేశించామన్నారు. కక్ష సాధింపు కోసం వేసిన కమిషన్ కాదన్నారు. గతంలో విద్యుత్ శాఖ మంత్రిగా చేసిన ఆయనే విచారణ అడిగితే వేశామన్నారు. కమిషన్ ఎవరు ఉండాలని మేము వేసింది కాదు.. మాకు సంబంధం లేదని క్లారిటీ ఇచ్చారు. మేము ఎవరం రోజు వారీ సమీక్ష చేయడం లేదన్నారు. జ్యుడీషియల్ విచారణ తప్పు పెట్టాల్సిన అవసరం ఏముందని తెలిపారు. దిగిపో అనాల్సిన పనేముంది అని మండిపడ్డారు. వెళ్లి వివరాలు ఇవ్వచ్చుగా అన్నారు. ఎందుకు అంత భయపడుతున్నారని తెలిపారు. రుణమాఫీకి కట్టుబడి ఉన్నామని తెలిపారు. రైతు బంధు వేయరు అనే ప్రచారం చేశారు.. కానీ వేసి చూపించామన్నారు. రుణమాఫీ మిలాగా నాలుగు సార్లు చేస్తామని.. అనలేదన్నారు. అందరూ మిలాగే ఉంటారని అనుకోకండి అన్నారు. మేము చెప్పిన మాట ప్రకారం రుణమాఫీ చేస్తామని క్లారిటీ ఇచ్చారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు తమ మొదటి ప్రాధాన్యమని భట్టి విక్రమార్క వివరించారు.ఈ సందర్భంగా హరీష్‌రావు కు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కౌంటర్ ఇచ్చారు. గత పదేళ్ళ పాలనను హరీష్ రావు మర్చిపోయారా అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన సంఘటనలు చూస్తే కడుపు తరుక్కుపోతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో లా అండ్ ఆర్డర్ మా ఫస్ట్ ప్రేయారిటి అన్నారు. అవాంఛనీయ సంఘటనలకు పాల్పడే వ్యక్తులను ఉక్కుపాదంతో అణచివేస్తామన్నారు. ఇదిలావుంటే ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంచాలని నిర్ణయించినట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమావేశంలో తెలిపారు. ప్రతి జిల్లాలో ఆయిల్ పామ్ పండిస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో ఆయిల్‌పామ్ సాగుకు బ్యాంకర్లు సహకరించాలని కోరారు. వ్యవసాయం, అనుబంధ రంగాలకు బ్యాంకులు రుణాలు పెంచాలని తెలిపారు. దశాబ్దాలుగా రైతే రాజు అంటున్నామని, కానీ బ్యాంకు గణాంకాలు చూస్తే భయం వేస్తోందని పేర్కొన్నారు. బహుళజాతి, ఇన్‌ఫ్రా కంపెనీలకు రూ.వేల కోట్ల రుణాలు ఎలా ఇస్తున్నారని ప్రశ్నించారు. రైతులకు రుణాలు ఇవ్వడానికి మాత్రం బ్యాంకులు వెనకడుగు వేస్తున్నాయన్నారు. పెద్దలకు ఒక న్యాయం.. పేదలకు మరో న్యాయం ఉండకూడదని చెప్పారు. నిబంధనల ప్రకారమే బ్యాంకర్లు వ్యవహరించాలని సూచించారు.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు త్వరలోనే పాలసీ


**మొదటిపేజీ తరువాయి..** జర్నలిస్టులకు రెండు మూడు రోజుల్లో క్లియర్ చేస్తామని వెల్లడించారు. హెల్త్ కార్డు సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. కొత్త ప్రభుత్వ ఏర్పాటులో జర్నలిస్టుల పాత్ర చాలా గొప్పదని అన్నారు. అమరులైన జర్నలిస్టులకు తన ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని అన్నారు. జర్నలిస్టులపై దాడుల గురించి నియంత్రణ చట్టం రూపొందిస్తా మని మంత్రి పొంగులేటి తెలిపారు. రాష్ట్రంలో పని చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు త్వరలోనే కొత్త పాలసీని తీసుకు వస్తామని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. బుధవారం ఖమ్మంలో జరుగుతున్న టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర తృతీయ మహాసభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల కీలక పాత్రను పోషించారని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ పడికట్టు పదాలతో సమస్యలు తీరుస్తామంటూ హామీలు ఇచ్చారే గాని ఏ ఒక్క సమస్యను పరిష్కరించలేదని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజా పాలన రావడానికి జర్నలిస్టులు కృషి చేశారని గుర్తు చేశారు. రాష్ట్ర రాజధాని హైదరాబాదులో గతంలో జర్నలిస్టులకు ఇచ్చిన స్థలాలకు సంబంధించి కోర్టులో కేసు వల్ల ఆగిపోయాయని, ఏడాది క్రితమే ఆ కేసు క్లియర్ అయినా కూడా గత ప్రభుత్వం ఇప్పటివరకు వారికి ఇళ్లస్థలాలను ఇవ్వలేదని విమర్శించారు. త్వరలోనే ఆ స్థలాలను హైదరాబాద్ జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీ సభ్యులకు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, వారం, పది రోజుల్లోనే దానికి సంబంధించిన జీవో విడుదల చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నారని ప్రకటించారు. అలాగే హైదరాబాద్లో మిగిలిపోయిన మిగతా జర్నలిస్టులకు, జిల్లాలు, మండలాల్లో పనిచేసే వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు త్వరలోనే ఒక పాలసీని తీసుక వస్తున్నామని చెప్పారు. గతంలో ఖమ్మంలోని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలకు సంబంధించి ఇచ్చిన జీవో ఆగిపోయిందని తెలిపారు. మరొక స్థలాన్ని చూడాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించామని ఆ పక్రియ వారం రోజుల్లో పూర్తవుతుందని ప్రకటించారు. అక్రిడిటేషన్ల గడువు ఈ నెలాఖరు తో ముగుస్తున్నదని, మరో మూడు మాసాల పాటు గడువు పెంచుతున్నామని దీనికి సంబంధించిన ఉత్తర్వులు ఒకటి వెలువడనున్నాయని మంత్రి పేర్కొన్నారు. వందకు వంద శాతం జర్నలిస్టులకు ఈ ప్రభుత్వం అండగా ఉంటుందని, హెల్త్ కార్డులకు సంబంధించి, వివిధ రాష్టాల్లో ఉన్న పాలసీలను అధ్యయనం చేసి దానికి అనుగుణంగా జర్నలిస్టులకు వైద్యాన్ని అందిస్తామని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం, రక్షణ కోసం ఉన్నటువంటి అన్ని రకాల కమిటీలను త్వరలోనే పునరుద్ధ రిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ అకాడమి చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి, ఐజేయు మాజీ అధ్యక్షులు దేవులపల్లి అమర్, టియుడబ్ల్యూజే (ఐజెయు) రాష్ట్ర అధ్యక్షులు నగునూరి శేఖర్, ప్రధాన కార్యదర్శి విరహత్ అలీ, ఐజేయూ ప్రతినిధులు నరేందర్ రెడ్డి, కే సత్యనారాయణ, వివిధ జిల్లాల నుంచి వచ్చిన జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు, జాతీయ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కార్యవర్గం తదితరులు పాల్గొన్నారు.

# 21న తెలంగాణ కేబినేట్ భేటీ

**మొదటిపేజీ తరువాయి..** జరిగే తెలంగాణ మంత్రిమండలి భేటీలో ముఖ్య అంశంగా రుణమాఫీ ఉంటుందని అంటున్నారు. ఈ విషయంపై సుదీర్ఘంగా చర్చించి కీలకమైన నిర్ణయం తీసుకోనున్నారు. ఎవరెవరికి రుణమాఫీ చేయాలి, నిధుల సమీకరణకు ఏం చేయాలనే విషయంపై కూలంకుశంగా చర్చించనున్నారు. జులై17 రుణమాఫీ పక్రియ ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు వార్తలు వస్తున్నాయి. జులై నుంచే వ్యవసాయ పనులు ఊపందుకోనున్నాయని అప్పటి నుంచి రుణాలు మాఫీ చేస్తే రైతులకు మేలు జరుగుతుందని భావిస్తున్నారట. జులై మధ్యలో రుణమాఫీ పక్రియను ప్రారంభించి.. ఆగస్టు 15 కల్లా పూర్తి చేయనున్నారు. పీఎం కిసాన్ పథకంలో ఉన్న రూల్స్ ప్రకారమే మొత్తం మూడు విడతల్లో అప్పులు తీర్చేయనున్నారని టాక్. పీఎం కిసాన్ సమ్మాన్ పథకం ప్రజాప్రతినిధులు, ఐటీ కడుతున్న వాళ్లకు, ప్రభుత్వ ఉద్యోగులకు వర్తించడం లేదు. ఇప్పుడు రుణమాఫీ కూడా వారి వచ్చే ఛాన్స్ లేదంటున్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కూనంనేని భేటి

- నియోజకవర్గ సమస్యలపై సుదీర్ఘ చర్చ
- మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటుకు సీఎం గ్రీన్ సిగ్నల్
- 800 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ఏర్పాటుకు సీఎం అంగీకారం
- జిల్లా రైతాంగానికి ఉపయోగపడేలా సీతారామ ప్రాజెక్టు డిజైన్ మార్పుకుసుముఖత
- రెవిన్యూ సమస్యలకు పరిస్కారం చూపుతానని సీఎం హామీ
- కొత్తగూడెం ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రికి మరో పది డయాలసిస్ మిషన్లు మంజూరుకు ఒకే చెప్పిన సీఎం
- కొత్తగూడెం పట్టణ ఇండ్ల స్థలాల క్రమబద్ధీకరణ జీవో 76ను పునరుద్ధరించి వేగవంతంగా పట్టాల జారీ ప్రక్రియ చేపట్టేవిధంగా చర్యలకు హామీ
- అనతికాలంలోనే నియోజకవర్గ ప్రజలకు అందుతున్న కూనంనేని గెలుపు ఫలాలు



కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో భేటీఅయ్యారు. రాష్ట్ర సచివాలయంలో గంటపాటు జరిగిన చర్చర్లలో కొత్తగూడెం నియోజకవర్గానికి సంబందించిన ప్రధాన సమస్యలను కూనంనేని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.కూనంనేని ప్రతిపాదించిన పలు అంశాలపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందింస్తూ స్పష్టమైన హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తెలిపారు. కొత్తగూడెం,పాల్వంచను కలుపుతూ మున్సిపల్ కార్పొరేషనుగా ఏర్పాటు చేయాలనే కూనంనేని ప్రతిపాదనను ముఖ్యమంత్రి సుముఖత వ్యక్తం చేశారు. ఇందుకు సంబందించిన ప్రక్రియను త్వరలో చేపడతామని సీఎం తెలిపినట్లు కూనంనేని తెలిపారు.అదేవిధంగా కేటీపీఎస్ తొలిగించబడిన ఏ బి సి విద్యుత్ స్టేషన్ల స్థలంలో 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను నెలకొల్పేందుకు ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు కూనంనేని తెలిపారు.జిల్లా రైతాంగ సాగునీరు అవసరాలు తీర్చేందుకు సీతారామ ప్రాజెక్టు డిజైన్ మార్చేందుకు ముఖ్యమంత్రి సుముఖత వ్యక్తం చేశారని,అదేవిధంగా పాల్వంచ,కొత్తగూడెం ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న రెవిన్యూ సమస్యలు పరిష్కరించే చర్యలు తీసుకుంటామని తెలిపారని,ప్రధానంగా పాల్వంచలోని 444, 817, 999,727 తదితర సర్వే నంబర్లలో నెలకొన్న రెవిన్యూ సమస్యలకు శాశ్వత పరిస్కారం చూపుతానని సీఎం హామీ ఇచ్చారని, పాల్వంచ కొత్తగూడెం బైపాస్ రోడ్డు, నియోజకవర్గంలోని ప్రధాన రహదారుల నిర్మాణం, ఇతర అభివృద్ధి పనులకు ప్రాధాన్యతనిస్తూ నిధులు మంజూరు చేయిస్తానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. కొత్తగూడెం జిల్లా ప్రధాన ఆస్పత్రికి రోగుల సంఖ్య పెరుగుతున్న దృష్ట్యా మరో పది డయాలసిస్ యంత్రాల ఏర్పాటుకు అదేవిధంగా కొత్తగూడెం పట్టణ ఇండ్ల స్థలాల క్రమబద్ధీకరణ జీవో 76ను పునరుద్ధరించి త్వరితగతిన యజమానులకు పట్టాలు జారీ అయ్యేవిదంగా ఆదేశాలు జారీ చేస్తానని సీఎం హామీ ఇచ్చారని కూనంనేని తెలిపారు.ఇప్పటికే వివిధ పథకాలక్రింద సుమారు రూ.12కోట్ల వ్యయంతో అంతర్గ రోడ్లు, డ్రైన్లు పూర్తి కావస్తుండగా ఇటీవలే పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రిలో ఐదు యూనిట్లతో కూడిన డియలసిస్ కేంద్రాన్ని కూనంనేని సాధించారు. గెలిసిన ఆరునెల్లలోనే నియోజకవర్గ ప్రజలకు గెలుపు ఫలాలు అందుతుండటంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు త్వరలోనే ఒక పాలసీ ..

.హైదారాబాద్ జర్నలిస్టు సొసైటీ సభ్యులకు ఇళ్ల స్థలాలు.

జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల గడువు మూడు నెలలు పొడిగింపు..

రాష్ట్ర సమాచార పౌర సంబంధాల రెవెన్యూగృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

ఖమ్మం లో టీయూడబ్ల్యుజే (ఐజేయూ) రాష్ట్ర తృతీయాహాసభలు






**ఖమ్మం/తల్లాడ జూన్ 19 (అక్షరంన్యూస్)**

రాష్ట్రంలో పని చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకుఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు త్వరలోనే కొత్త పాలసీ ని తీసుకు వస్తామని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. బుధవారం ఖమ్మంలో జరుగుతున్న టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర తృతీయ మహాసభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల కీలక పాత్రను పోషించారని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ పడికట్టు పదాలతో సమస్యలు తీరుస్తామంటూ హామీలు ఇచ్చారే గాని ఏ ఒక్క సమస్యను పరిష్కరించలేదని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజా పాలన రావడానికి జర్నలిస్టులు కృషి చేశారని గుర్తు చేశారు. రాష్ట్ర రాజధాని హైదరాబాదులో గతంలో జర్నలిస్టులకు ఇచ్చిన స్థలాలకు సంబంధించి కోర్టులో కేసు వల్ల ఆగిపోయాయని, ఏడాది క్రితమే ఆ కేసు క్లియర్ అయినా కూడా గత ప్రభుత్వం ఇప్పటివరకు వారికి ఇళ్లస్థలాలను ఇవ్వలేదని విమర్శించారు. త్వరలోనే ఆ స్థలాలను హైదరాబాద్ జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీ సభ్యులకు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, వారం, పది రోజుల్లోనే దానికి సంబంధించిన జీవో విడుదల చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నారని ప్రకటించారు. అలాగే హైదరాబాద్లో మిగిలిపోయిన మిగతా జర్నలిస్టులకు, జిల్లాలు, మండలాల్లో పనిచేసే వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు త్వరలోనే ఒక పాలసీని తీసుక వస్తున్నామని చెప్పారు. గతంలో ఖమ్మంలోని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలకు సంబంధించి ఇచ్చిన జీవో ఆగిపోయిందని తెలిపారు. మరొక స్థలాన్ని చూడాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించామని ఆ ప్రక్రియ వారం రోజుల్లో పూర్తవుతుందని ప్రకటించారు. అక్రిడిటేషన్ల గడువు ఈ నెలాఖరు తో ముగుస్తున్నదని, మరో మూడు మాసాల పాటు గడువు పెంచుతున్నామని దీనికి సంబంధించిన ఉత్తర్వులు ఒకటి వెలువడనున్నాయని మంత్రి పేర్కొన్నారు. వందకు వంద శాతం జర్నలిస్టులకు ఈ ప్రభుత్వం అండగా ఉంటుందని, హెల్త్ కార్డులకు సంబంధించి, వివిధ రాష్ట్రాల్లో ఉన్న పాలసీలను అధ్యయనం చేసి దానికి అనుగుణంగా జర్నలిస్టులకు వైద్యాన్ని అందిస్తామని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం, రక్షణ కోసం ఉన్నటువంటి అన్ని రకాల కమిటీలను త్వరలోనే పునరుద్ధ రిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి, ఐజేయు మాజీ అధ్యక్షులు దేవులపల్లి అమర్, టియుడబ్ల్యూజే (ఐజెయు) రాష్ట్ర అధ్యక్షులు నగునూరి శేఖర్, ప్రధాన కార్యదర్శి విరహత్ అలీ, ఐజేయూ ప్రతినిధులు నరేందర్ రెడ్డి, కే సత్యనారాయణ, వివిధ జిల్లాల నుంచి వచ్చిన జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు, జాతీయ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కార్యవర్గం తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం కౌలు రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి...

కౌలు రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు.




**ఖమ్మం /తల్లాడ జూన్ 19 (అక్షరంన్యూస్)**

తల్లాడ వాసవి కళ్యాణ మండపంలో బుధవారం తెలంగాణ కౌలు రైతుల సంఘం కౌలు రైతుల రాష్ట్ర సదస్సు కౌలు రైతుల రాష్ట్ర ఉపాధ్యక్షులు మారినేని రమేష్ అధ్యక్షతన నిర్వహించారు.

రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ధరణిలో రద్దు చేసిన సెక్షన్ 26ను పునరుద్ధరించాలని, పంటల ధరలపై బోనస్ ఇవ్వాలని ప్రకృతి వైపరీత్యాలకు పరిహారాలను వాస్తవ సాగుదారుకు నేరుగా ఇవ్వాలని ప్రభుత్వ పథకాలను సబ్సిడీలు రాయితీలు కౌలు రైతుకు ఇవ్వాలని తదితర డిమాండ్లను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, బీఆర్ఎస్ ప్రభుత్వం కౌలు రైతులను గుర్తించమని తేల్చి చెప్పిందని,

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు కౌలు రైతులకు హామీలు ఇచ్చి ప్రస్తుతం మీనమేషాలు లెక్కిస్తుందని ఆరోపించారు, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు, గత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కౌలు రైతులకు గుర్తింపు కార్డు ఇచ్చి 7500 రూపాయల నగదును కౌలు రైతుల ఖాతాలో జమ చేసిందని గుర్తు చేశారు, రైతులు పోరాడిన రాష్ట్రాలలో బిజెపి పార్టీకి తక్కువ సీట్లు వచ్చాయన్నారు, మూడు నల్ల చట్టాలను తెచ్చిన కేంద్ర ప్రభుత్వంపై రైతులు పోరాడితే 760 మంది రైతులు మృతి చెందారని పోరాడి హక్కులను పొందారని కౌలు రైతులు సంఘటితంగా పోరాడి హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు, కౌలు రైతుల రాష్ట్ర ఉపాధ్యక్షులు నున్న నాగేశ్వరరావు రాష్ట్ర నాయకులు దాదా భాస్కరరావు రాష్ట్ర నాయకులు మారినే రమేష్ బొంతు రాంబాబు శీలం సత్యనారాయణ రెడ్డి అన్నవరపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల పాత భవనం కర్ర వేలంపాట

**ఓదెల/పెద్దపల్లి జూన్ 19(అక్షరం న్యూస్)**

ఓదెల మండలంలోని కనగర్తి ప్రభుత్వ పాఠశాలలో పాత భవనం కూల్చివేయడంతో దానికి ఉన్నటువంటి కర్ర సోఫాస్ బండ ఇతర సామాగ్రి 21 తారీకు వేలంపాట నిర్వహించబడునని ఓదెల మండలంలోని ఉన్న వివిధ గ్రామాల వ్యక్తులు ఎవరైనా ఆసక్తి గలవారు వేలంపాటలో పాల్గొనగలరని ప్రధాన ఉపాధ్యాయుడు ఒక ప్రకటనలు తెలియజేశారు

## కోలానూర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలు

**ఓదెల/ పెద్దపల్లి జూన్ 19(అక్షరం న్యూస్)**

ఓదెల మండలంలోని కొలనూరు ప్రభుత్వ పాఠశాలలో

బుధవారము జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొలనూర్, లో రోహిణి ఫౌండేషన్ హైద్రాబాద్ అధ్వర్యంలో "ప్రాజెక్ట్ ఐరన్ హెల్త్ చిల్డ్రన్" కార్యక్రమంలో భాగంగా పాఠశాలలోని విద్యార్థినులందరికి రక్తంలో హిమోగ్లోబిన్ పరీక్ష మరియు దంత వైద్యుల చే దంత పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందించారు. దంత వైద్యులు సూచనలతో పాటు అందరికి టూత్ బ్రష్, పేస్టీలను అందించడం జరిగింది. ఈ కార్య క్రమంలో డాక్టర్ సాయి శృతి, డాక్టర్ విదీష, డాక్టర్. శ్రీహిందవి గార్లు మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయు ఎన్. యేసు దాసు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## ప్రముఖ రచయిత్రి అరుంధతి రాయిపైబీజేపీ మోడీ ప్రభుత్వం బనాయించిన...కూర చట్టం ఉప కేసును తక్షణమే ఉపసంహరించాలి...

నాయకులు ఎస్కే లాల్ మియా, సహాయ కార్యదర్శి డి శ్రీనివాసరావు



**ఖమ్మం/ తల్లాడ జూన్ 19 (అక్షరంన్యూస్)**

ప్రముఖ రచయిత్రి అరుంధతి రాయిపై బీజేపీ మోడీ ప్రభుత్వం బనాయించిన కూర చట్టం ఉప కేసును తక్షణమే ఉపసంహరించుకోవాలని. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా నాయకులు ఎస్కే లాల్ మియా తల్లాడ మండలం సహాయ కార్యదర్శి డి శ్రీనివాసరావు బుధవారం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 14 సంవత్సరాల నాడు ఆమె మీద బనాయించిన తప్పుడు కేసును తిరగ ఎటువంటి విచారణ లేకుండా ఆమెను పౌర సమాజం నుండి నిర్బంధంలోకి నెట్టి వేయడానికి పాలకుల కుట్ర పనుతున్నారని వారు విమర్శించారు. అంతర్జాతీయంగా పేరు ప్రఖ్యాతలు ఉన్న రచయిత్రి అరుంధతి రాయి భయభ్రాంతులకు నిర్బంధాలకు గురిచేసి మానసికంగా వేధించి ఇబ్బందులకు గురి చేస్తే పౌర సమాజం ఉద్యమాలతో ఆమెను రక్షించుకుంటుందన్నారు. ఢిల్లీలో రాజకీయ ఖైదీల పక్షాన పని చేసే కమిటీ 2010లో ఏర్పాటుచేసిన ఒక సెమినార్లో ప్రసంగించటమే నేరంగా భావించి ఢిల్లీ మెట్రోపాలిటన్ జడ్జి ఆదేశాలతో ఎఫ్ఐఆర్ నమోదు చేయటం కుట్రపూరితమైనదని వారు విమర్శించారు. ప్రజా ఉద్యమకారులపై నా పౌర హక్కుల సంఘాల నాయకుల పైన మైనార్టీలు దళితులపై ఆదివాసులపై కుట్రపూరితంగా మోడీ ప్రభుత్వం ఉపా కేసులు బనాయించి జైల్లో నిర్బంధిస్తుందని ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పాసి స్టు ధోరణలు ప్రమాదంగా మారినవి అనటానికి ఇదొక ఉదాహరణ అని వారన్నారు. అరుంధతి రాయి ఒక బలమైన అసమతి గొంతుక ప్రజాపక్షపాతి పీడిత వర్గాల పక్షాన ధైర్యంగా మాట్లాడుతుందన్నారు తక్షణమే అరుంధతి రాయి. కాశ్మీర్ మాజీ ప్రొఫెసర్ షేక్ షా కత్ పై ప్రజా ఉద్యమకారులపై పెట్టిన తదితర అక్రమ కేసులు వెంటనే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## ముస్తాబాద్ మండల కేంద్రంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జూన్ -19(అక్షరం న్యూస్ )**

కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను బుధవారం ముస్తాబాద్ మండల కేంద్రం లో ఘనంగానిర్వహించారు.కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గజ్జెల రాజు ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద కేక్ కట్ చేశారు. అనంతరం స్వీట్లు పంచారు.ఈ సందర్భంగా గజ్జెల రాజు మాట్లాడతూ దేశం కోసం ప్రాణత్యాగం చేసిన కుటుంబానికి చెందిన నాయకుడని పేర్కొన్నారు. భావితరాలకు స్ఫూర్తిగా రాహుల్ గాంధీ అడుగుజాడల్లో అందరం కలసికట్టుగా పనిచేస్తామని అన్నారు ఈ కార్యక్రమం కు ముఖ్య అతిధిగా విచ్చేసిన జడ్పీటీసీ గుండం నర్సయ్య మాట్లాడుతూ

రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రకు దేశవ్యాప్తంగా విశేష స్పందన లభించిందనిఅన్నారు. జరిగిన ఎన్నికల్లో నరేంద్ర మోదీ కి ముచ్చేమాటలు పట్టించారాని పేర్కొన్నారు.కేవలం దేవుని పేరు తో బీజేపీ రాజకీయం చేస్తున్నారని మండి పడ్డారు. వచ్చే ఐదేళ్లలో కాబోయే ప్రధానమంత్రి రాహుల్ గాంధీ అని ఆశాభావం వ్యక్తం చేశారు

మండల ప్రజల పక్షాన,కాంగ్రెస్ పార్టీ నాయకుల,కార్యకర్తల పక్షాన రాహుల్ గాంధీ కి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ఆయువు ఆరోగ్య లతో ఉండాలని వేడుకున్నారు ఈ కార్యక్రమం లో

జెడ్పిటిసి గుండం నర్సయ్య, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు, ఎంపీటీసి గుండెల్లి శ్రీనివాస్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తలారి నర్సింలు.కొండం రాజిరెడ్డి పెద్దిగారి శ్రీనివాస్ మధు.. తోట ధర్మేందర్ , షాదుల్ పాప .శీల ప్రశాంత్ , ఉచిడి బాల్ రెడ్డి ,, కుక్కల దేవేందర్ , వెంకటరమణ రెడ్డి. రమణ రెడ్డి. కర్ణాకర్ , శ్రీనివాస్ రెడ్డి, రంజాన్ నరేష్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## తల్లాడ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు..



**ఖమ్మం/తల్లాడ జూన్ 19 (అక్షరంన్యూస్)**

తల్లాడ పట్టణంలోని మట్టమ్మ హెూటల్ నందు కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలను తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి, కేక్ కట్ చేసి రాహుల్ గాంధీ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి...

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్





**ఖమ్మం /తల్లాడ జూన్,19 (అక్షరంన్యూస్)**

రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ వైద్యాధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్, స్థానిక జిల్లా ప్రధాన ఆసుపత్రిని సందర్శించి జనరల్, శస్త్ర చికిత్స విభాగాలు, ప్రసూతి వార్డులలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలను స్వయంగా రోగుల వద్దకు వెళ్లి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాతాశిశు కేంద్రంలోని కుటుంబ నియంత్రణ, ఎఎన్సి ఓపి, స్కానింగ్ గదులను పరిశీలించారు. ప్రతిరోజు ఎంతమంది వస్తున్నది, ఏ ఏ సేవలు అందిస్తుంది అడిగి తెలుసుకున్నారు. ప్రసూతి వార్డుల్లో బాలింతలను వైద్య సేవల గురించి, భోజనం గురించి, సిబ్బంది పట్టింపు గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చిన రోగుల సహాయకులతో ఆసుపత్రిలో సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. రోగుల సహాయకులు సేవలు చాలా బాగున్నట్లు, వైద్యం మంచిగా అందుతున్నట్లు కలెక్టర్కు తెలిపారు.

అనంతరం కలెక్టర్ ఇందిరానగర్ ప్రభుత్వ పాఠశాల ను తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థుల హాజరును అడిగి తెలుసుకున్నారు. కొత్తగా నమోదులు ఎన్ని అయినవి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల్లో ప్రభుత్వ పాఠశాలపై నమ్మకం కలిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

కలెక్టర్ తనిఖీల సందర్భంగా ఆసుపత్రి పర్యవేక్షకులు డా. కిరణ్ కుమార్, ఆర్ఎంఓ డా. అమర్ సింగ్, డా. రాంబాబు, వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్ కు ఘన స్వాగతం పలికిన రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి నాయకులు



**రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ జూన్ 19 (అక్షరం న్యూస్)**

గత కరీంనగర్ పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా బండి సంజయ్ కుమార్ పోటీ చేసి ఇతర పార్టీలను చెండాడి అత్యధిక మెజార్టీతో గెలుపొందారు. రెండవసారి కరీంనగర్ ఎంపీగా గెలుపొందిన సందర్భంగా కేంద్ర బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వంలో కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో పర్యటనలో భాగంగా బిజెపి నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం వేములవాడ రాజరాజేశ్వర స్వామిని, సిరిసిల్ల లో మార్కండేయ స్వామి దేవాలయంను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీలకు పట్టుబడి ఉంటానని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని నేనేంటో చూపిస్తానని అన్నారు. గత కెసిఆర్ ప్రభుత్వం వేములవాడకు నాలుగు వందల కోట్ల రూపాయలతో రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చి దేవుడికే శటగోపం పెట్టిన చరిత్ర కేసీఆర్ దేనని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆలయాల అభివృద్ధికి సహకరించాలని తాను కూడా సహకరించేందుకు సిద్ధంగా ఉన్నానని అన్నారు. ముఖ్యంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజలు నన్ను ఆదరించి కనివిని ఎరుగన్నటువంటి అత్యధిక మెజార్టీతో గెలిపించారని వారికి ఎల్లవేళలా రుణపడి ఉంటానని అన్నారు. వేములవాడ రాజరాజేశ్వర స్వామిని మోసం చేసిన వాళ్లను ఆ రాజన్ననె తగిన గుణపాఠం చెప్పారని దానికి నిదర్శనం కెసిఆర్ యేనని అన్నారు.



# అవగాహనతోనే సికిల్ సెల్ వ్యాధిని నిర్మూలించవచ్చు...





ములుగు/నూగూరు వెంకటాపురం/జూన్ 19/ అక్షరం న్యూస్:-

జన్యు సంబంధమైన మార్పుల వల్ల సికిల్ సెల్ ఎనీమియా అనే వ్యాధి సంక్రమిస్తుందని ప్రతి ఒక్కరు ఈ వ్యాధిపై అవగాహన పెంచుకొని సకాలంలో వ్యాధిని గుర్తించి వైద్య చికిత్స పొందితే నిర్మూ లించవచ్చని ఎదిర వైద్యాధి కారిని భవ్య శ్రీ అన్నారు.బుధవారం మండలం లోని మారుమూల అటవీ ప్రాంతం లోని సీతా రాంపురం గిరిజన గ్రామాన్ని సందర్శించారు. వర్షాకాలం ప్రారంభమైనందున గ్రామంలో మలేరియా జ్వర బాధితులను గుర్తించుటకు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు.67 మందికి రక్త పరీక్షలు నిర్వహించగా అందరూ ఆరోగ్యంగానే ఉన్నట్లు తెలిపారు.అనంతరం గ్రామస్తులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ప్రపంచ సికిల్ సెల్ ఎనీమియాడే సందర్భంగా గ్రామస్తులకు అవగాహన కల్పించారు.సికిల్ సెల్ ఎనీమియా అనే వ్యాధి జన్యుపరమైన రుగ్మత అని అన్నారు.మానవ శరీరంలో ఎర్ర రక్త కణాలు ఆకారంలో మార్పు చెందడాన్ని సికిల్ సెల్ వ్యాధి అంటారని అన్నారు.ఈ వ్యాధి సోకిన వారిలో రక్తహీనత,కీళ్లు,చాతి,నడుము,ఒళ్ళు,నొప్పులు ఉంటాయన్నారు.ఐదు,ఆరు నెలల వయసులోనే వ్యాధి సమస్యలు ప్రారంభమవు తాయన్నారు. పిల్లలు పుట్టినప్పుడే వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసి గుర్తిస్తే వైద్యుల పర్యవేక్షణలో సూచనలను పాటిస్తూ..ఆరోగ్య కరమైన సమతుల ఆహారాన్ని తీసుకుంటూ చికిత్స ద్వారా వ్యాధిని నిర్మూ లించ వచ్చని అన్నారు.గ్రామాల్లోని వారికి సికిల్ సెల్ ఎనీమియా పరీక్షలు నిర్వహించి అందరూ ఆరోగ్యంగా ఉన్నట్లు తెలిపారు.అంగన్వాడి, ఎంపీపీఎస్ పాఠశాల విద్యార్థులకు ఆరోగ్యంగా జీవించడానికి సూచనలు,సలహాలను ఇచ్చారు.

# మండలం లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జూన్ 19 అక్షరం న్యూస్

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ 54వ జన్మదిన వేడుకలను బుధవారం రామగిరి మండలం సెంటెనరి కాలనీ టౌన్ లోని ఐఎన్టీయూసీ శ్రీపాద భవనం లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు..ఈ కార్యక్రమం లో రామగిరి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొడ్డ బాపన్న, ఆర్జీ 3 ఏరియా ఉపాధ్యక్షుడు కోట రవీందర్ రెడ్డి, ఎంపీటీసీ కొప్పుల గణపతి, స్ సీ సెల్ మండల అధ్యక్షుడు కండె పోషం, కాంట్రాక్ట్ కార్మికుల మండల అధ్యక్షుడు ఉడత శంకర్, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు మోత్కూరి నవీన్, మంథని అసెంబ్లీ యూత్ ఉపాధ్యక్షుడు మోత్కూరి అవినాష్ గౌడ్, సెంటెనరి కాలనీ టౌన్ మహిళా అధ్యక్షురాలు రాళ్ల బండ ఉమాదేవి, మండల ప్రధాన కార్యదర్శి మల్లేశ్వరి, గ్రామ శాఖ అధ్యక్షుడు కల్వచర్ల కొలిపాక సారయ్య, లంకటేశారం గ్రామ శాఖ అధ్యక్షుడు ఇరవేన శ్రీనివాస్ గౌడ్ గాజుల భూమయ్య గౌడ్ గూగుల్ ప్రవీణ్, పీవీ గౌడ్, మడ్డి రాజకుమార్ బంకు మల్లేష్, శ్రీనివాస్ చారి, తదితరులు పాల్గొన్నారు..

## మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి



కాంగ్రెస్ మాజీ మండలాధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్

హనుమకొండ/భీమదేవరపల్లి/ జూన్ 19(అక్షరం న్యూస్):

నిరుద్యోగ నిర్మూలనే కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో హుస్నాబాద్ లోని తిరుమల గార్డెన్స్ లో ఈనెల 24 న నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళా ను యువత సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మాజీ మండలాధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్ పిలుపునిచ్చారు. మండలంలోని ముల్కనూరులో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ జాబ్ మేళాలో 60 కి పైగా ప్రైవేట్ కంపెనీలు పాల్గొంటున్నాయని, సుమారు 5000 పైగా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు పొందవచ్చు అన్నారు. విద్యార్హతలు 10 నుండి డిగ్రీ తో పాటు వృత్తి విద్య కోర్సులు చేసిన వారికి, వారి అర్హతను బట్టి ఇంటర్వ్యూ నిర్వహించి వెంటనే ఉద్యోగాల్లో చేర్చుకోవడం జరుగుతుందన్నారు. నిరుద్యోగ యువతీ యువకులకు ఇది సువర్ణావకాశమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పొన్నాల మురళి, బొల్లంపల్లి షెడ్రక్, నేతుల మోహన్, పూర్ణచందర్, బొల్లంపల్లి రాజు, హరికృష్ణ, మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ జిల్లా ప్రధాన మరియు సెషన్స్ కోర్టు సంచలన తీర్పు...

- గంజాయి కేసులో ఇద్దరు నిందితులకు పది సంవత్సరాల జైలు శిక్ష...
- ఒకేసారి నిందితులకు లక్ష రూపాయల జరిమాన, జరిమాన కట్టని యెడల అదనంగా మరో మూడు నెలల జైలు శిక్ష విధించిన ప్రధాన న్యాయమూర్తి పసుపులేటి చంద్రశేఖర్ ప్రసాద్...



మహబూబాబాద్ /గార్ల /జూన్ 19/అక్షరం న్యూస్...

మహబూబాబాద్ జిల్లా, చరిత్రలో అనతి కాలంలోనే జిల్లాలో సంచలన తీర్పులు ఇచ్చిన ప్రధాన న్యాయమూర్తి పసుపులేటి చంద్రశేఖర్ ప్రసాద్.మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల కేంద్రంలో వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై అనుమానంగా కనిపించడంతో వారిని విచారించగా వారి వద్ద సుమారు పదిహేడు కేజీల వంద గ్రాములు గంజాయి స్వాధీనం చేసుకుని ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని కేసముద్రం పోలీసులు పరిశీలించిన పిదప (%ఖీ×= చీూ%:71/2022)కేసు నమోదు చేసి కోర్టులో దావా దాఖలు చేయగా మహబూబాబాద్ జిల్లా కోర్టు విచారణ అనంతరం మహబూబాబాద్ జిల్లాప్రధాన న్యాయమూర్తి, కేసముద్రం మండలం బోణమంచ తండాకు చెందిన భూక్యా చంటి,వరంగల్ రూరల్ జిల్లా నెక్కొండ మండలం బొల్లికొండ తండాకు చెందిన గుగులోత్ నిజ్జు అనే ఇద్దరు నిందితులకు10 సంవత్సరాల జైలు శిక్ష లక్ష రూపాయల జరిమాన,జరిమాన కట్టని యెడల అదనంగా మరో మూడు నెలల జైలు శిక్ష విధించిన ప్రధాన న్యాయమూర్తి పసుపులేటి చంద్రశేఖర్ ప్రసాద్ శిక్ష విధించినట్లు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ చిలుక మారి వెంకటేశ్వర్లు,కోర్టు సంబంధిత అధికారులు తెలిపారు.

# రూ.90,00,000/- విలువ గల 360 కేజిల గంజాయిని స్వాధీనం చేసుకున్న పోలీసులు

- పాల్వంచ, టేకులపల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలో 360 కేజీల గంజాయి స్వాధీనం
- గంజాయి రవాణా చేస్తూ పట్టుబడిన వారిపై కఠిన చర్యలు తప్పవు ఎస్పీ: రోహిత్ రాజు



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జూన్.19/ అక్షరం న్యూస్‌బీ గంజాయి అక్రమ రవాణాను నిరోధించేందుకు జిల్లాలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి రవాణాకు పాల్పడుతున్న వ్యక్తులపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.టాస్క్ ఫోర్స్ పోలీసుల ప్రత్యేక నిఘాతో గంజాయి రవాణాను సమర్థవంతంగా అడ్డుకోవడం జరుగుతుందని అన్నారు.ఈ రోజు జిల్లాలోని రెండు పోలీస్ స్టేషన్ల పరిధిలో గంజాయి రవాణా చేస్తున్న వారిని పట్టుకుని భారీగా గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. పాల్వంచ పట్టణంలోని జిసిసి గౌడౌన్ ఎదురుగా సాయంత్రం 4 గంటల సమయంలో పాల్వంచ ఎస్సై-2 రాఘవ తన సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు చేస్తుండగా ఒక మారుతి బలెనో టీఎస్10సిడిటి/ఆర్9062 ఆను నంబరు గల కారులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, డొంకరాయి అటవీ ప్రాంతం నుండి లక్య, 34సం మోమిన్ పేట మండల్, వికారాబాద్ జిల్లా అను వ్యక్తి తరలిస్తున్న 202 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగింది.దీని విలువ సుమారుగా రూ.50,55,000/-లు ఉంటుందని , అలాగే టేకులపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంకట్యా తండా వద్ద ఎస్సై సైదా రవుఫ్ తన సిబ్బందితో వాహన తనిఖీలు చేస్తుండగా ఒక మారుతి బ్రెజా టిజి03 0141లో కామారెడ్డి జిల్లాకు చెందిన ఇద్దరు వ్యక్తులు పెనుగొండ వెంకట రాజు మరియు బోదాసు తిరుపతిలు 79 ప్యాకెట్లలో 158 కేజీల గంజాయిని ఒరిస్సా రాష్ట్రం మల్కాన్ గిరి ప్రాంతం నుండి మహారాష్ట్ర,షోలాపూర్ నకు తరలిస్తుండగా పట్టుకోవడం జరిగిందని, దీని విలువ సుమారుగా రూ.39,50,000/- ఉంటుందని వివరించారు. రెండు ఘటనలలో సుమారుగా రూ.90,00,000/-(తొంభై లక్షలు) విలువ గల 360 కేజిల నిషేధిత గంజాయిని స్వాదీనం చేసుకుని రవాణాకు ఉపయోగించిన వాహనాలను సీజ్ చేసి అట్టి వ్యక్తులను అరెస్టు చేసి జైలుకు పంపడమైనదని తెలిపారు.

# దేశ ప్రజల గుండెల్లో మహోన్నత వ్యక్తిగా నిలిచిన ప్రజానాయకుడు రాహుల్ గాంధీ

### డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల ఆధ్వర్యంలో ఘనంగా రాహుల్ జన్మదిన వేడుకలు




భద్రాద్రి జిల్లా /పాల్వంచ /జూన్.19 /అక్షరం న్యూస్‌బీ భారతదేశ ప్రజల గుండెల్లో మహోన్నత వ్యక్తిగా నిలిచిన ప్రజానాయకుడు రాహుల్ గాంధీ అని డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, కొత్వాల నాయకత్వంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక అయ్యప్పనగర్ లోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన రాహుల్ గాంధీ జన్మదిన కేక్ ను కొత్వాల కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ నిత్యం జోడో యాత్ర పేరుతొ ప్రజాసమస్యల పరిష్కారం కోసం దేశంలోని అన్ని రాష్ట్రాలు తిరిగి కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టను దేశదేశాన పెంపొందించిన రాజకీయ దురంధుడు రాహుల్ అని, భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ అని, ఆయన నాయకత్వంలో దేశ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ముక్కంటేశ్వరరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జాలే జానకిరెడ్డి, మాజీ జడ్పిటిసి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు ఎస్వీ ఆర్కే ఆచార్యులు, కాల్వ భాస్కర్, బాలినేని నాగేశ్వరరావు, కాపర్తి వెంకటాచారి, ఎస్. కె. చాంద్ పాషా, దొప్పలపూడి సురేష్, మిరియాల కమలాకర్, చింత నాగరాజు, బత్తుల వెంకటేశ్వరరావు, పాబోలు నాగేశ్వరరావు, నల్లమల్ల సత్యం, యర్రంశెట్టి మధు, పాకలపాటి రోశయ్య చౌదరి, సాదం రామకృష్ణ, వాసుమల్ల సుందర్, శనగా రామచందర్, భూక్యా గిరిప్రసాద్, హెచ్. మధు, అరిగే గోపి, ధర్మసోత్ ఉపేంద్ర నాయక్, కందుకూరి రాము, దారా చిరంజీవి, పులి సత్యనారాయణ, పైడిపల్లి మహేష్, శాంతివర్ధన్, గందు భరత్, మస్నా శ్రీను, వజ్జల రాము, మాలోత్ కోటి, ఎస్.కె. బాషా, బండి అంబేద్కర్, ఎస్.కె. సత్తార్, బాదర్ల జోషి, కిలారు నాగమల్లేశ్వరరావు, సి.హెచ్.సూర్య కిరణ్, మల్లికార్జున్, బాబూ నాయక్, కోలేటి రాంబాబు, పుట్టి వెంకటేశ్వర్లు, దారా జాన్, వెంకటరత్నం, ప్రభాకర్, విజయ్, బానోత్ బాలాజీ, ఒలపల్లి రాంబాబు, బట్టల రాంబాబు, కొండూరు లక్ష్మణ్, భట్టు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# కళా సంస్థల సంక్షేమ సంఘం కొరకు స్థలంకై ఎమ్మెల్యే కి వినతి పత్రం...!



రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జూన్ - 19 (అక్షరం న్యూస్):

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జిల్లా సంస్కృతి కళా సంస్థ నృత్య కళానికేతన్ ఆధ్వర్యంలో వేములవాడ నియోజకవర్గ పరిధిలోని కళాకారుల సంక్షేమ భవనం నిర్మాణానికి స్థలం కేటాయించాలని వేములవాడ శాసన సభ్యులు మరియు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి వినతి పత్రం సమర్పించారు

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మీకు ఇచ్చిన హామీను నిలబెట్టి కచ్చితంగా మీరు అడిగిన 5 గుంటల స్థలాన్ని అతి త్వరగా మీకు ఇప్పించుటకు కృషి చేస్తానని చెప్పి సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు ప్రభుత్వం ఎల్లప్పుడు కళాకారుల కొరకు కలాకారుల సంక్షేమం కొరకు పాటుపడుతుందని చెప్పారు ఈ కార్యక్రమంలో

వ్యవస్థాపక అధ్యక్షులు కళా తపస్వి యెల్ల పోషెట్టి, గౌరవ అధ్యక్షులు బొడ్డు రాములు, జిల్లా అధ్యక్షులు సావనపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వారాల దేవయ్య, జిల్లా కోశాధికారి బుర్రి శంకరయ్య, నృత్య కాలనీకేతన్ అధ్యక్షులు మానువాద లక్ష్మీనారాయణ, జిల్లా మరియు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలకు పప్పు నూనె ,పాలు .గుడ్లు ,సకాలంలో అందించాలి



భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ జూన్.19/ అక్షరం న్యూస్‌బీ అంగన్వాడి కేంద్రాలకు పప్పు నూనె ,పాలు, గుడ్లు ,సకాలంలో అందించాలి నూతన జిల్లా కలెక్టర్ సమస్య లతో కూడిన వినతిత్రాన్ని ఏఐటీయూసీ జిల్లా నాయకులు అందించారు. బుదవారం కలెక్టర్ కార్యాలయంలో నూతన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ను .మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి, అంగన్వాడీ కేంద్రాల సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ యూనియన్ నాయకులతో మాట్లాడుతూ వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కరిస్తమని హామీ ఇచ్చారు. అనంతరం జిల్లా డి.డబ్ల్యు. ఓ అధికారిని విజేత ను కలిసి వినతపత్రం అందచేశారు .ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్ ,జిల్లా కార్యదర్శులు వేర్పుల మల్లికార్జున్, కంచర్ల జమలయ్య, జి నగేష్ , అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్షురాలు గోనే మణి,ప్రమీల, కారం వసంత, సరోజినీ, రమాదేవి, రాజ్యలక్ష్మి, శ్రీదేవి, కమల, దేవి ,ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేనిపాఠశాల కు కొమ్ముకాస్తున్న అధికారులను లను సస్పెండ్ చేయాలి

- వశిష్ఠ పాఠశాల గుర్తింపు రద్దు చెయ్యాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్




ఓదెల/పెద్దపల్లి జూన్ 19(అక్షరం న్యూస్)

నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న వశిష్ట పాఠశాల కు అడ్డదారిలో పర్మిషన్స్ ఇచ్చిన జిల్లా విద్యాధికారి మండల విద్యాధికారులను వెంటనే సస్పెండ్ చేసి వశిష్ఠ యాజమాన్యం పై తగు చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఓదెలలో జరిగిన విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు,ఆర్ల సందీప్, జిల్లాల ప్రశాంత్ లు మాట్లాడుతూ పొత్కపల్లి గ్రామంలోని వశిష్ఠ పాఠశాల నిబంధనలకు విరుద్ధంగా గ్రామ పంచాయితీ పర్మిషన్ తీసుకోకుండా అడ్డదారిలో కట్టినటువంటి భవనంలోకి ఎలాంటి షిఫ్టింగ్ పర్మిషన్ లేకుండా మార్చి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ ప్రభుత్వాన్ని మోసం చేశారని అన్నారు. అదేవిధంగా అట్టి వశిష్ట పాఠశాల పేరు మీద కరెంటు తీసుకోకుండా పక్క ఇంట్లో నుండి దొంగ దారిలో విద్యుత్తు లైన్ తీసుకొని ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారని అన్నారు.అదే విదంగా జిల్లా మండల విద్యాధికారులు ఎలాంటి ఎంక్వరీ లేకుండా వశిష్ఠ యజమాన్య%శీ%తో కుమ్మక్కై అడ్డ దారిలో పర్మిషన్ ఇచ్చి ప్రభుత్వాన్ని మోసం చేస్తున్న డీఈవో ఎంఈఓ లను సస్పెండ్ చేసి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని అదే విదంగా వశిష్ఠ పాఠశాల గుర్తింపు రద్దు చేసి యాజమాన్యం పై తగు చర్యలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు సిద్దార్థ,నవీన్,రామ్ చరణ్,తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు అంధులకు వెలుగులు..ఆమె కళ్ళు

**- తల్లి నేత్రాలను దానం చేసిన కొడుకు, కూతుళ్లు**

**- సదాశయ ఫౌండేషన్ ఆద్వర్యంలో నేత్రాల సేకరణ**



జ్యోతి నగర్ జూన్ 19 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఆ అమ్మ మరణించినా.. ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించారు. తల్లిని కోల్పోయిన దుఃఖంలో కూడా.. సామాజిక స్ఫూర్తిని చాటుకున్నారు కొడుకు, కూతుళ్లు. నేత్రదానం చేసి ఆదర్శంగా నిలిచారు. పెద్దపల్లి జిల్లా ఎన్టీపీసీ సమీపంలోని పీకే రామయ్య కాలనీకి చెందిన చింతం రాజమ్మ(75) అనే వృద్ధురాలు బుధవారం మృతి చెందింది. ఆమె నేత్రాలను దానం చేస్తే, ఇద్దరు అంధులకు చూపును ప్రసాధించవచ్చని కుటుంబ సభ్యులకు సదాశయ ఫౌండేషన్ ముఖ్య ప్రతినిధి లగిశెట్టి చంద్రమౌళి అవగాహన కల్పించారు. దింతో మృతురాలి కుమారుడు రవీందర్, కూతుళ్లు భాగ్య, సరస్వతి, సునీతతోపాటు కోడలు, అల్లుళ్లు, మనమళ్లు సృజన్, రఘురాం, హరీష్ స్పందించారు. విషాదంలో కూడా సమాజ హితం కోసం తల్లి నేత్రాలను దానం చేయడానికి అంగీకారాన్ని తెలిపారు. టెక్నీషియన్ ఆరిఫ్ సహకారంతో మృతురాలి నేత్రాలను సేకరించి, హైదరాబాద్ లోని వాసన్ ఐ బ్యాంక్ కు తరలించారు. నేత్రదాతకు నివాళులు అర్పించారు. నేత్రదానానికి అంగీకారాన్ని తెలిపిన కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు టి.శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి సీహెచ్.లింగమూర్తి, గౌరవ అధ్యక్షుడు సానా రామకృష్ణా రెడ్డి, సలహాదారులు నూక రమేష్, లగిశెట్టి చంద్రమౌళి, కార్యదర్శి భీష్మాచారి, ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు, పట్టణ అధ్యక్షురాలు అన్నపూర్ణ, కార్యదర్శి బోళ్ల చంద్రశేఖర్, తాటికొండ రాములు అభినందించారు.

# ఘనంగా రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు



రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జూన్ – 19 (అక్షరం న్యూస్):

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని రాజన్న ఆలయం ముందు కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలను పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ హాజరై కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోనే పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి రాహుల్ గాంధీ పాటుపడతారని అన్నారు.. దేశంలో ఒకవైపు మతం,ప్రాంత భాషా ప్రయుక్త రాష్ట్రాల పేరిట విడదీయాలను చూస్తున్న బిజెపి ని దేశంలో నిలువరించడానికి పోరాటం చేస్తున్న యోధుడు రాహుల్ గాంధీ అన్నారు.. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు మణిపూర్ నుంచి ముంబయి వరకు వారు చేసిన భారత్ జూడో యాత్ర ద్వారా దేశ ప్రజలను కదిలించి 400 సీట్లు రావాలన్న బిజెపిని తక్కువ సీట్లకే పరిమితం చేసి సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాడేల ఇతర పార్టీలపై ఆధారపడేలా చేశారన్నారు.. నా ఇష్టానుసారం దేశాన్ని ఎలుతానాన్న బిజెపిని తక్కువ సిట్లుకు పరిమితం చేయడం ద్వారా రాహులు గాంధీ విజయం సాధించారని,ఈ దేశానికి భారత ప్రధానిగా రాహుల్ గాంధీని చూస్తామన్నారు..

గతంలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీకి ప్రధానమంత్రి అవకాశం వచ్చిన చేపట్టలేదన్నారు.. దేశంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మళ్ళీ రావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు..రాజన్న ఆశీస్సులతో పాటు ఈ ప్రాంత ప్రజల ఆశీర్వాదంతో మరింత ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు..

# శాంతి భద్రతల పర్యవేక్షణతో పాటు సామాజిక కార్యక్రమాలు చేయడం అభినందనీయం...!

- ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్.
- నిఘా నీడలో ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన వేములవాడ పట్టణం.
- దేవాదాయ శాఖ సహకారంతో 10 లక్షల రూపాయలతో 45 సీసీ కెమెరాల ఏర్పాటు.
- శాంతి భద్రతల పర్యవేక్షణకు,నేరాల చెదనకు సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు, వ్యాపారస్తులు, ప్రజాప్రతినిధులు స్వచ్ఛందంగా ముందుకు రావాలి.





రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జూన్ – 19 (అక్షరం న్యూస్):

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వేములవాడ దేవాదాయ శాఖ సహకారంతో ఏర్పాటు చేసిన 45 సీసీ కెమెరాలను పోలీస్ అధికారులు, ప్రజాప్రతినిధులతో కలసి వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో ప్రారంభించిన ప్రభుత్వ విప్, జిల్లా ఎస్పీ.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ....

దక్షిణ కాశీగా పేరుగాంచినా శ్రీ రాజరాజేశ్వర దేవాలయానికి వివిధ ప్రాంతాల నుండి నిత్యం వందలాదిగా వచ్చే భక్తుల వేములవాడ పట్టణ ప్రజల భద్రత దృష్ట్యా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో దేవాదాయ శాఖ సహకారంతో పట్టణ పరిధిలో 45 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం హర్షణీయం అన్నారు.

శాంతి భద్రతలు ఎక్కడైతే పటిష్టంగా ఉంటాయో అక్కడే అభివృద్ధి సాధ్యం అని, ప్రజల రక్షణ భద్రత గురించి పోలీసులు ఎల్లవేళలా పనిచేయడం జరుగుతుందన్నారు. ప్రజలు స్వేచ్ఛ స్వతంత్రంగా జీవించడానికి పోలీసు సేవలు ఎప్పుడు అందుబాటులో ఉంటాయన్నారు. జిల్లా పోలీస్ శాఖ శాంతి భద్రతల పర్యవేక్షణతో పాటుగా సామాజిక కార్యక్రమాలు చేస్తూ ప్రజల్లో అవగాహన కల్పించడం అభినందనీయం అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఏ ఎనుముల.రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు దేశ భవిష్యత్తును నిర్ణయించే యువత గంజాయి, మత్తుపదార్థాల బారిన పడకుండా రాష్టంలో పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరిగిందాని,జిల్లా పోలీస్ శాఖ డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చడానికి విన్నూత కార్యక్రమాలు చేపడుతూ డి- ఆడిక్షన్ సెంటర్ ఏర్పాటు, అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు.శాంతి భద్రతల పర్యవేక్షణకు,నేరాల చెదనకు సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు, వ్యాపారస్తులు, ప్రజాప్రతినిధులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సీసీ కెమెరాల ఏర్పాట కృషి చేయాలన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ....సీసీ కెమెరాలు ఉండటం వలన నేరస్తులు నేరం చేయడానికి ఒకటికి రెండు సార్లు అలోచిస్తారని, సీసీ కెమెరాల వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని, గ్రామంలో ఏ చిన్న సంఘటన జరిగినా సీసీ కెమెరాల ద్వారా వెంటనే తెలుసుకోవచ్చని,గ్రామాల్లో సీసీ కెమెరాలు మరింత భద్రత కల్పిస్తాయని, సీసీ కెమెరాల ద్వారా ఈ మధ్యకాలంలో చాలా కేసులు చేదించడం జరిగిందని తెలిపినారు. కేసుల ఛేదన సమయంలో సీసీ కెమెరాలు సాక్ష్యంగా ఉపయోగపడతాయని తెలిపారు గ్రామంలో రాత్రింబవళ్లు 24 గంటలు ప్రజలకు రక్షణ గా నిలుస్తాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిఎస్పీ నాగేంద్రాచరి, టెంపుల్ ఈ. ఈ రాజేష్ , సి.ఐ లు వీరప్రసాద్, శ్రీనివాస్, ఎస్.ఐ లు మారుతి, అంజయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు జాతీయ నులి పురుగు నిర్మూలన దినోత్సవం

**జిల్లాలో 3,36,136 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ**

భద్రాద్రి జిల్లా/ పాల్వంచ /జూన్.19/ అక్షరం న్యూస్‌బీ ఈ నెల 20 గురువారం జాతీయ నులి పురుగు నిర్మూలన దినోత్సవం సందర్భంగా జిల్లాలోని అన్ని అంగన్వాడీ ,ప్రభుత్వ ,ప్రయివేటు పాఠశాలల్లోని సుమారు 1సం నుంచి 19 సంవత్సరాల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జేవీఎల్ శిరీష పేర్కొన్నారు. జిల్లాలో 3,36,136 లక్షల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయడం జరుగుతుందని ,1 సం నుంచి 2సం వయస్సు గల పిల్లలకు 1/2సగం మాత్ర, అలాగే 2నుంచి 19 సం పిల్లలకు పూర్తి మాత్ర వేయడం జరుగుతుందని ,ఈ ఆల్బెండజోల్ మాత్రలను మింగకూడదని ,నమిలి మింగాలని అప్పుడే నులి పురుగు నివారణ సాద్యమని వివరించారు. ఈ కార్యక్రమం పై మండల స్థాయిలో శిక్షణలు పూర్తి చేయడం జరిగిందని, జిల్లాలోని అన్ని కేంద్రాలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశామని ,ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు,ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొంటారని పేర్కొన్నారు.

**నులి పురుగు నివారణ కార్యక్రమ ప్రారంభానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి**



**పాటిల్ కు ఆహ్వానం**

నేడు బుధవారం నులి పురుగు నివారణ కార్యక్రమ ప్రారంభానికి జిల్లా కలెక్టర్ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ జేవీఎల్ శిరీష జిల్లా కలెక్టర్ ను జితేష్ వి పాటిల్ ను కలిసి ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో అదనపు వైద్య ఆరోగ్య శాఖ అధికారి (ట్రైబల్) ఎల్. భాస్కర్ నాయక్,డా.బాలాజీ,డా.మధువరన్, సి.హెచ్.ఓ నాగభూషణం తదితర వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



# నూతన కలెక్టర్ జితేష్ వి పాటిల్ ను మర్యాద పూర్వకంగా కలిసిన చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జూన్.19/అక్షరం న్యూస్‌బీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన జితేశ్ వి.పాటిల్ ను కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి , కమిషనర్ టి. శేషంజన్ స్వామి , మేనేజర్ ఎల్.వి.సత్యనారాయణ మర్యాద పూర్వకంగా కలిసి స్వాగతం పలికారు.కొత్తగూడెం మున్సిపాలిటీ స్థిగతులని వివరించి, ప్రగతి పథంలో నడిపించటానికి సహకరించాలి అని కోరడం జరిగింది.**

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



హనుమకొండ/భీమదేవరపల్లి/జూన్ 19(అక్షరం న్యూస్):

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరు అంబేద్కర్ సెంటర్ లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. కాంగ్రెస్ మండల శాఖ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశాన్ని శాంతి మార్గంలో ఏకం చేసే సంకల్పంతో కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. ఈ వేడుకలలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్టెంపల్లి అయిలయ్య, మాజీ అధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్, సీనియర్ నాయకులు కొలుగూరి రాజు, బొజ్జపురి అశోక్ ముఖర్జీ, ఆదరి రవీందర్, పొన్నాల మురళి, బొల్లంపెల్లి షద్రక్, పచ్చునూరి కర్ణాకర్, దస్తరి శ్రావణ్ కుమార్, ఎండి తకీల్ పాషా, యువజన కాంగ్రెస్ నాయకులు గుడికందుల రాజు, పోగుల శ్రీకాంత్, మహిళ నాయకులు స్వర్ణలత, అన్నపూర్ణ, శారద, స్నేహలత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



జనగామ జిల్లా/రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్) జూన్ 19:
ప్రియతమ నేత, భారత్ భావితరాల భవిష్యత్ నాయకుడు, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతిభావి భారత ప్రధాని రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు గోల్లూరి పృద్వి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. బుధవారం మండల కేంద్రంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లూరి పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈసందర్బంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ బోల్లం అజయ్ కుమార్, జిల్లా నాయకులు మేకల నరేందర్, గాదె మహేందర్ రెడ్డి, కొమురెల్లి, రాజ్ కుమార్, కలిపాక మల్లేశ్, రంగు రాజు, గౌరగల్ల బాలు, టోని, నాయకులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు

## హర్టు సర్జరీకి 10వేల ఆర్థికసాయం అందజేత...!



నిరుపేద కుటుంబానికి పెద్దకష్టం వచ్చింది... మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్.
రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జూన్ – 19 (అక్షరం న్యూస్):
రాజన్న సిరిసిల్ల జిల్లా తంగలపల్లి మండలం నేరెళ్ల గ్రామం. చింతపల్లి వెంకటేశ్వరరావు నిరుపేద కుటుంబం. ఇంటి ముందే చిన్న హోటల్ పెట్టుకుని కుటుంబం నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్న క్రమంలో భార్య సుజాతకు గత నెలలో గుండెనొప్పి రావడంతో ఆస్పత్రిలో చేర్పించగా ఓపెన్ హార్ట్ సర్జరీ చేయాలని వైద్యులు సూచించడం జరిగిందని, ఆర్థికంగా చితికిఉన్న ఈ కుటుంబానికి మానవతా దృక్పథంతో ఆదుకోవాలని వారి కుటుంబ సభ్యుల ద్వారా మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ వారికి సమాచారం అందించ డంతో, ట్రస్టు మరియూ ఇతర సోషల్ మీడియా పోస్టు చేయగా దాతలు స్పందించి 8వేల వరకు విరాళాల రూపంలో అందించగా ట్రస్టు ద్వారా కొంత కలిపి 10వేల రూపాయలు బుధవారం రోజున వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగిందని ట్రస్టు సభ్యులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టెస్టు సభ్యులు మధు మహేష్, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, పొలాస రాజేందర్, డాక్టర్ కళా అశోక్, నంది సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 15 లోగా బేషరతుగా రూ.2 లక్షల రుణమాఫీ చేయాలి



**కోహెడ సింగిల్ విండో చైర్మన్ పేర్యాల దేవేందర్ రావు.**

కోహెడ/సిద్దిపేట, జూన్ 19(అక్షరం న్యూస్)ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాము అధికారంలోకి వస్తే డిసెంబర్ 9 లోపు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని ఎన్నికల ముందు రైతులకు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చారని, ఇచ్చిన గడువులోగా మాట నిలబెట్టుకోకుండా మళ్ళీ ఆగస్టు 15 లోగా మాఫీ చేస్తామని మాట మార్చారని వెంటనే రెండు లక్షల రైతు రుణమాఫీ చేయాలని కోహెడ సింగిల్ విండో చైర్మన్ పేర్యాల దేవేందర్ రావు డిమాండ్ చేశారు. కోహెడ మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఆగష్టు 15 సమీపిస్తున్న నేపథ్యంలో రుణమాఫీకి సంబంధించి రేషన్ కార్డులు, పాసుబుక్కులకు ప్రభుత్వం లింకు పెడుతుందంటూ రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి ఎలాంటి షరతులు విధించకుండా, రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా బకాయి పడిన రైతులందరికీ రూ. 2 లక్షల రుణాన్ని బేషరతుగా మాఫీ చేయాలని సింగిల్ విండో చైర్మన్ దేవేందర్ రావు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు, హుస్నాబాద్ శాసనసభ్యులు, రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ తీసుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఒప్పించి రైతు రుణమాఫీకి ప్రభుత్వం ఎలాంటి ఆంక్షలు విధించకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఏకకాలంలో రూ. 2 లక్షల రుణమాఫీ జరిగేలా కృషి చేసి రైతుల మన్ననలు పొందాలని దేవేందర్ రావు సూచించారు. ఈ కార్యక్రమంలో... మాజీ ఎంపీటీసీ తిప్పారపు నాగరాజు, తాజా మాజీ ఉప సర్పంచ్ యాద అశోక్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అద్యక్షులు బండ వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ ను కలిసిన వారాల రమేష్



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) జూన్ 19: మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వారాల రమేష్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో కేసీఆర్ ను కలిసి మొక్కలు అందజేశారు. నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ పరిస్థితి, నాయకుల పనితీరు అడిగి తెలుసుకున్నారు. రానున్న రోజుల్లో ప్రభుత్వ ప్రజా వ్యతిరేకతపై అనుచరించాల్సిన విధానాలపై కేసీఆర్ సూచించారు. అధికారంలో లేమని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రానున్న రోజులు మనవే నని కేసీఆర్ చెప్పినట్లుగా వారాల రమేష్ పేర్కొన్నారు

# ఎమ్మెల్యేకడియం శ్రీహరి సారు మారోడ్డు చూడరా..!

### కుసుంబాయి తండ నుండి రఘునాథపల్లి వైపు చూడరా

### తండా వాసుల ఆవేదన



జనగామ జిల్లా/రఘునాథపల్లి/ ( అక్షరంన్యూస్), జూన్ 19:
ఎన్ని ప్రభుత్వాలు మారిన రోడ్డు దీనస్థితి మారుతలేదు. గుంతలుగా మారిన రోడ్డు నరకయాతన అనుభవిస్తున్న ప్రజలు. వర్షం పడితే ఎక్కడ గుంత ఉంటుందో తెలియని దూరు పరిస్థితి ఒక ఆలోచన, ఒక సూచన ఒక మంచి పని ఎందరికో ఆనందాన్ని పంచుతుంది. జీవితాన్నే ములపు తిప్పు తుంది. ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న గ్రామలు పరిధిలో ప్రస్తుతం అభివృద్ధి వైపు నడుస్తుంది. అభివృద్ధికి మూలం రహదారులు, ప్రయాణ మార్గాలు కారణమంటారు. అభివృద్ధి చెందుతున్న గ్రామాల్లో కూసుంబాయి తండా నుండి రఘునాథపల్లి మండల కేంద్రం వరకు పెద్ద పెద్ద గుంతలు, కాల్వలుగా ఏర్పడి ప్రయాణికులకు మాత్రం నిత్యం నరకయాతన అనుభవిస్తున్నారు. అదుపు తప్పితే అంతే సంగతి ఢీకొట్టుకోవడానికి సిద్దంగా ఉంటాయి. ప్రయాణికులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ఈరోడ్డు గుండా ప్రయాణాలు ప్రమాదం జరిగితే మాత్రం ప్రాణాలు పోయే అవకాశాలు లేకపోలేదు. ఆరోడ్డున వెళ్లాలంటే ప్రాణాలు దేవాదినమే అంటూ పోవాల్సిందే. ప్రతిరోజు నిత్యం వందలాదిమంది విద్యా, వైద్య, ఉపాధి అవకాశాల కోసం ఈరోడ్డు వెంట వెళ్లాల్సిందే. గ్రామ రైతులు, గిరిజన తండా వాసులు నూతన ఎమ్మెల్యే నియోజవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని చేతులు జోడించి వేడుకుంటున్నారు. కడియం శ్రీహరి గ్రామ రోడ్డు దుస్థితిపై ఒక్కసారి కుసుంబాయి తండా నుండి రఘునాథపల్లి రోడ్డు వైపు చూడవా అంటూ గిరిజన ప్రాంత వాసుల నియోజవర్గ ఎమ్మెల్యేను వేడుకుంటున్నారు. గత ప్రభుత్వంలోనైనా బిటి రోడ్డుగా మారుస్తారని ఎంతో ఆశతో ప్రభుత్వానికి అండగా నిలిచామన్నారు. రఘునాథపల్లి గ్రామంతో పాటు మండల కేంద్రానికి వెళ్లాలంటే ఈగుంతల రోడ్డుపైనే ప్రయాణం సాగించాల్సి వస్తుంది. ఈగుంతలమయమైన రోడ్డు దుస్తితి నుంచి మమ్మల్ని కాపాడే వారే లేరా అంటూ గ్రామ వాసులు వాపోతున్నారు. ఏది ఏమైన సంబందిత శాఖ అధికారులు ప్రత్యేకంగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం కడియం శ్రీహరి తమ గ్రామలపై దయ చూపాలని వివిధ గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు. ఏది ఏమైనప్పటికి ఆగ్రామ ప్రజల బాధలు ఆవేదనలు తీరుతాయని ఆశిద్దాం.

## కేంద్ర మంత్రి కి ఘన స్వాగతం పలికిన తిమ్మాపూర్ బీజేపీ నాయకులు...



కరీంనగర్, తిమ్మాపూర్ జూన్ 19 (అక్షరం న్యూస్)
కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రిగా భాద్యతలు స్వీకరించి మొదటిసారిగా కరీంనగర్ జిల్లాకు వస్తున్నటువంటి బండి సంజయ్ కుమార్ తిమ్మాపూర్ బీజేపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. కేంద్ర మంత్రి గా భాద్యతలు తీసుకున్న నాటినుండి కరీంనగర్ కు రానటువంటి ఆయన బుధవారం రావడంతో పార్లమెంట్ పరిధిలోని బీజేపీ శ్రేణులు పెద్ద ఎత్తున స్వాగత కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా మండల శాఖ ఆధ్వర్యంలో అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారితో పాటుగా కార్యకర్తలు బండి సంజయ్ కు శాలువా కప్పి సన్మానం చేసారు.

## ఫోటోగ్రాఫర్ కు ఆర్థిక చేయూత



హనుమకొండ/భీమదేవరపల్లి/జూన్ 19(అక్షరం న్యూస్):
రోడ్డు ప్రమాదంలో గాయపడి, వెన్నుముక కు శస్త్ర చికిత్స చేయించుకున్న ఫోటోగ్రాఫర్ కి తోటి ఫోటోగ్రాఫర్స్ ఆర్థిక చేయూత అందించారు. మండలంలోని వంగర గ్రామానికి చెందిన చెప్యాల మహేందర్ రెడ్డి, గత కొన్ని రోజుల క్రితం హుజురాబాద్ నుండి స్వగ్రామానికి వెళ్తుండగా రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మహేందర్ రెడ్డి కి వైద్యులు శస్త్ర చికిత్స చేశారు. కాగా వీరభద్ర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ యూనియన్ సభ్యులు బుధవారం మహేందర్ రెడ్డి స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా యూనియన్ తరపున రూ.11 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు ఆరెపల్లి తిరుపతి, కార్యదర్శి గజ్జల శ్రీకాంత్, ఉపాధ్యక్షులు కొంగొండ సమ్మయ్య, కృష్ణమూర్తి, రాహుల్, కుమార్, హరినాథ్, అనిల్, చరణ్, రఘు తదితరులు పాల్గొన్నారు.

## సికిల్ సెల్ అనిమియా వ్యాధి పట్ల అవగాహన సదస్సు



వరంగల్ జిల్లా /ఖానాపురం మండలం/ జూన్ 19 అక్షరం న్యూస్/
భారత ప్రభుత్వం గిరిజన వ్యవహారాల మంత్రిత్వశాఖ అదేశాల మేరకు నర్సంపేట సంక్షేమ బాలుర వసతి గృహంలో బుధవారం సికిల్ సెల్ అనిమియా వ్యాధి పట్ల అవగాహన సదస్సు నిర్వహించారు.డిటీడీఓ సౌజన్య అద్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో డాక్టర్ సందీప్ మాట్లాడుతూ చిన్నపిల్లలలో వచ్చే అనిమియా వ్యాధి పై అవగాహన కల్పించారు. ప్రతిరోజు తీసుకోవాల్సిన పౌష్ఠికాహారం ,ఆకుకూరలు ,ప్రోటిన్ కలిగిన అహారం తీసుకోవాలని వివరించారు.వ్యక్తిగత పరిశుభ్రత ,పరిసరాల పరిశుభ్రతను పాటించాలన్నారు.ఈకార్యక్రమంలో వార్డెన్ కరుణాకర్ ,రాజయ్య,ఎస్ సిఆర్ పీ గంగయ్య ,టీయుడబ్ల్యుటీయు వరంగల్ జిల్లా అధ్యక్షులు రాంచందర్ ,హెచ్ ఎం భానోత్ తారాచంద్ ,రాంచందర్ ,శాంతికుమారి, సాంబయ్య తదితరులు పాల్గోన్నారు.

## మల్లన్న ఆలయంలో రాహుల్ గాంధీ జన్మదినం సందర్బంగా ప్రత్యేక పూజలు



ఓదెల/ పెద్దపల్లి జూన్ 19(అక్షరం న్యూస్)
జిల్లాలోని అతి పెద్ద పుణ్యక్షేత్రమైన ఓదెల భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో కాంగ్రెస్ అగ్ర నాయకులు , భావి భారతానికి కాబోయే ప్రధాని రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం భక్తులకు సీట్ల పంపిణీ చేసిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండేటి ఐలయ్య యాదవ్ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యన్ని కాలరస్తున్న నియంత ప్రభుత్వంపై రాజీ లేని పోరాటం చేస్తున్న పోరాట యోధుడు, ప్రజా నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు భావి భారతదేశానికి కాబోయే ప్రధాని అని దేశ భవిష్యత్తు కోసమే నిరంతరం తపిస్తూ భారత్ జోడయాత్ర ద్వారా దేశమంతా పాదయాత్ర చేసి ప్రజలను చైతన్య పరిచి ప్రతి ఒక్కరి సమస్యలను పార్లమెంట్లో వినిపించే వ్యక్తి రాహుల్ గాంధీ అని అన్నారు పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణ రావు ఆదేశాల మేరకు ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి భక్తులకు స్వీట్లు పంపిణీ చేశారు...ఈ కార్యక్రమంలో గాజుల శివశంకర్, చింతకుంట వెంకట్ రెడ్డి, పశ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్, నాగపూరి రవి గౌడ్, తోట్ల రాములు, బోగే సురేష్, శ్రీనివాస్, తాత ఐలయ్య, మాటూరి రమేష్, మిట్టపల్లి కిరణ్, తోట్ల కృష్ణ,మొగిలి కొమురయ్య సూత్రాల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## బండికి ఘనస్వాగతం పలికిన బిజెపి పార్టీ శ్రేణులు




కోహెడ/సిద్దిపేట,జూన్ 19(అక్షరం న్యూస్)
కేంద్ర హెూంశాఖ సహాయమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా కరీంనగర్ వెళ్తున్న బండి సంజయ్ కుమార్ కు కోహెడ మండలం శనిగరం స్టేజి వద్ద బిజెపి శ్రేణులు ఘన స్వాగతం పలికారు.బిజెపి కోహెడ మండలశాఖ నేతృత్వంలో పార్టీ శ్రేణులతో కలిసి బిజెపి మండల అధ్యక్షుడు ఖమ్మం వేంకటేశం కేంద్ర హెూంశాఖ సహాయమంత్రికి ఘనస్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ప్రభారీ మీసాల చంద్రయ్య, పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ రావు, అసెంబ్లీ ప్రభారీ గుజ్జ సత్యనారాయణ రావు, కౌన్సిల్ మెంబర్ లక్కిరెడ్డి తిరుమల, అసెంబ్లీ కొకన్వీనర్ వేణుగోపాల్ రావు హుస్నాబాద్ అసెంబ్లీ పరిధి మండల అధ్యక్షులు దొడ్డి శ్రీనివాస్, వెల్దండి రాజేంద్రప్రసాద్, రామంచ మహేందర్ రెడ్డి, పైడిపల్లి శ్రీనివాస్, కందుల శ్రీనివాస్ రెడ్డి,కుడితాడి చిరంజీవి, పైడిపల్లి పృద్వీరాజ్, బెజ్జంకి మండల అధ్యక్షుడు కొలిపాక రాజు, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకుడు కరివేద మైపాల్ రెడ్డి తో పాటుగా కోహెడ మండల పార్టీ శ్రేణులు మ్యాకాల చంద్రశేఖర్ రెడ్డి, ద్యాగటి సురేందర్, తూటి బాపురెడ్డి, పిల్లి నర్సయ్య, జాలిగం రమేష్, మ్యాకాల సురేందర్ రెడ్డి, గుగ్గిళ్ల శ్రీనివాస్, మ్యాకాల రజినీకాంత్ రెడ్డి,చేను తిరుపతి, బండ జగన్, హనుమండ్ల శ్రీనివాస్ రెడ్డి, దావా శేఖర్, కక్కర్ల దామోదర్, కంది సత్యనారాయణ రెడ్డి, రామంచ రామచంద్రరెడ్డి, ఖమ్మం సతీష్, దాసరి వెంకటేష్, ఎర్రవెల్లి హరిదాస్, చేపూరి తిరుపతి, కనుగారి రాజేందర్ రెడ్డి, అన్నాడి లక్ష్మారెడ్డి, బినావేని లక్ష్మణ్ యాదవ్, కొండబత్తిని సతీష్,మామిడి కరుణాకర్, వంగర ముకుందరెడ్డి, దానబోయిన రమేష్, వేముల రమేష్, బొమ్మడవేని రాజు, కెడికే కిష్టారెడ్డి, వంగర సంపత్ రెడ్డి, మారుపాక రాజు, పొన్నాల సాగర్, పుల్లూరి నవీన్ చారి, కొండేటి నగేష్, బండారు నరేష్,బోయిని యాదయ్య, పిల్లి ప్రకాష్, నాగవెల్లి వెంకటేష్,సింగిరాల కుమార్, జడగల రాజు, పవన్, జేరుపోతుల రాజు, రాగుల రాజు,అందవేని రాములు, ఖమ్మం శ్రీనివాస్, కోమిరె రామస్వామి, ముంజ సాగర్, ఉత్తునూరు శ్రీకాంత్, బండ సుమన్, తలారి సుధాకర్, ఖమ్మం రమేష్, వాసాల సురేష్, పిడిశెట్టి తిరుపతి, బొమ్మగాని రంజిత్, అట్ల మహేష్,అన్నాడి మధుసూదన్ రెడ్డి, అలెటి కిష్టారెడ్డి, మొండె సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న దయతో క్షేమంగా కోలుకున్న రామన్న....!

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణకు గుండె పోటు.
- ముందే హెచ్చరించిన ఆపిల్ వాచ్
- తక్షణ వైద్య చికిత్సతో తప్పిన ప్రాణాపాయం.





రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జూన్ - 19 (అక్షరం న్యూస్):

రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ క్షేమంగా ఉన్నారు.ఏ రోజు అలసటగా అనిపించని రామకృష్ణ అకస్మాత్తుగా తన చేతికున్న ఆపిల్ వాచ్ గుండె పోటుపై గత రెండు రోజులనుంచి హెచ్చరిస్తూ, అలర్ట్ చేస్తూంది.దీంతో ఎందుకైనా మంచిదని వరంగల్ లో ఉంటున్న సమీప బంధువు డా.స్వరూప వద్దకు వెళ్లి పరీక్ష చేయించారు.దీంతో ఆమె పరీక్షలు జరిపించి, గుండెకు సంబంధించి, రక్తప్రసరణ సరిగా జరగకపోవడం గుర్తించారు.రెండు వాల్వ్ బ్లాక్ అయిన దృష్ట్యా స్టంట్ తప్పదని చెప్పడం జరిగింది.మంగళవారం ఉదయం హైదరాబాద్ యశోద ఆసుపత్రి కి చేరుకుని కార్డియాలజిస్ట్ డా.సి.రఘు తో టెస్ట్ చేయించారు. వెంటనే పరిస్థితి చేజారకుండా, ముందుగానే ఆసుపత్రి కి వెళ్లి పరీక్షలు చేయించుకోవడం ఎంతో మంచిదైందని వివరించారు. ఈ దృష్ట్యా మంగళవారం మధ్యాహ్నం 4-15 ని.లకు 3 స్టంట్ లు వేయడం జరిగిందని..."రామకృష్ణ క్షేమం"..అని ప్రకటించారు. దాంతో అక్కడే ఉన్న ప్రతీ ఒక్కరు ఊపిరి పీల్చుకున్నారు."ఎములాడ రాజన్న దయ" అని...రాజన్న కు రామకృష్ణ చేసిన సేవ వృధా కాదు అని అనుకుంటూ అందరూ గుడ్ లక్ ..రామన్న గుండె గట్టిది అంటూ ఆల్ ద బెస్ట్...చెప్పడంతో 24 గంటలపాటు అబ్జర్వేషన్ కోసం ఐసియు గదిలోకి తీసుకువెళ్లారు.మొత్తానికి అంతా రాజన్నదయ... ఆపిల్ వాచ్ అలర్ట్...!

**పరామర్శ**

రామకృష్ణ ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్న రాష్ట్ర మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కేంద్ర హెూంశాఖ సహాయమంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్, మాజీ గవర్నర్ సిహెచ్ విద్యాసాగర్రావవులు టెలిఫోన్ లో పరామర్శించి, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.వీరితో పాటు రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి నాయకులు, వేములవాడ బిజెపి నాయకులు విషయం తెలుసుకున్న వెంటనే యశోద ఆసుపత్రి కి చేరుకుని, రామకృష్ణ తో మాట్లాడి, మరింత మనోధైర్యం కల్పించారు.

# కొత్తగూడెం,పాల్వంచ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటుకు సీఎం గ్రీన్ సిగ్నల్

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కూనంనేని భేటి..... నియోజకవర్గ సమస్యలపై సుదీర్ఘ చర్చ
- 800 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ఏర్పాటుకు సీఎం అంగీకారం
- జిల్లా రైతాంగానికి ఉపయోగపడేలా సీతారామ ప్రాజెక్టు డిజైన్ మార్పుకు సుముఖత
- రెవిన్యూ సమస్యలకు పరిష్కారం చూపుతానని సీఎం హామీ



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జూన్.19/ అక్షరం న్యూస్‌బీ కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో భేటీఅయ్యారు. రాష్ట్ర సచివాలయంలో గంటపాటు జరిగిన చర్చలో కొత్తగూడెం నియోజకవర్గానికి సంబందించిన ప్రధాన సమస్యలను కూనంనేని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కూనంనేని ప్రతిపాదించిన పలు అంశాలపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందిస్తూ స్పష్టమైన హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తెలిపారు. కొత్తగూడెం, పాల్వంచను కలుపుతూ మున్సిపల్ కార్పొరేషన్ గా ఏర్పాటు చేయాలనే కూనంనేని ప్రతిపాదనను ముఖ్యమంత్రి సుముఖత వ్యక్తం చేశారు. ఇందుకు సంబందించిన ప్రక్రియను త్వరలో చేపడతామని సీఎం తెలిపినట్లు కూనంనేని తెలిపారు. అదేవిధంగా కేటీపీఎస్ తొలిగంచబడిన విద్యుత్ స్టేషన్ల స్థలంలో 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను నెలకొల్పేందుకు ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు కూనంనేని తెలిపారు. జిల్లా రైతాంగ సాగునీరు అవసరాలు తీర్చేందుకు సీతారామ ప్రాజెక్టు డిజైన్ మార్చేందుకు ముఖ్యమంత్రి సుముఖత వ్యక్తం చేశారని, అదేవిధంగా పాల్వంచ, కొత్తగూడెం ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న రెవిన్యూ సమస్యలు పరిష్కరించే చర్యలు తీసుకుంటామని తెలిపారని, ప్రధానంగా పాల్వంచలోని 444, 817, 999, 727 తదితర సర్వే నంబర్లలో నెలకొన్న రెవిన్యూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతానని సీఎం హామీ ఇచ్చారని, పాల్వంచ, కొత్తగూడెం బైపాస్ రోడ్డు, నియోజకవర్గంలోని ప్రధాన రహదారుల నిర్మాణం,కొత్తగూడెం జిల్లా ప్రధాన ఆస్పత్రికి రోగుల సంఖ్య పెరుగుతున్న దృష్ట్యా మరో పది డయాలసిస్ యంత్రాల ఏర్పాటుకు అదేవిధంగా కొత్తగూడెం పట్టణ ఇండ్ల స్థలాల క్రమబద్దీకరణ జీవో 76ను పునరుద్ధరించి త్వరితగతిన యజమానులకు పట్టాలు జారీ అయ్యేవిదంగా ఆదేశాలు జారీ చేస్తానని, ఇతర అభివృద్ధి పనులకు ప్రాధాన్యతనిస్తూ నిధులు మంజూరు చేయిస్తానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు కూనంనేని తెలిపారు. ఇప్పటికే వివిధ పథకాలక్రింద సుమారు రూ.12కోట్ల వ్యయంతో అంతర్గ రోడ్లు, డ్రైన్లు పూర్తి కావస్తుండగా ఇటీవలే పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రిలో ఐదు యూనిట్లతో కూడిన డయలసీస్ కేంద్రాన్ని కూనంనేని సాధించారు. గెలిసిన ఆరునెలల్లోనే నియోజకవర్గ ప్రజలకు గెలుపు ఫలాలు అందుతుండటంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## బీజేఎంసీలో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటాం : మేయర్ లతా ప్రేమ్‌గౌడ్





రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జూన్ 19/ అక్షరం న్యూస్ : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో అక్రమ నిర్మాణాలను సహించేది లేదని కార్పోరేషన్ మేయర్ లతా ప్రేమ్‌గౌడ్ హెచ్చరించారు. బుధవారం శ్రీనివాస్ నగర్ కాలనీలో అక్రమంగా రోడ్డుకు అడ్డంగా నిర్మించిన ప్రహారీగోడను, శిశుమందిర్ ఎదురుగా అభం కన్‌స్ట్రక్షన్ వారు నిర్మించిన నిర్మాణాలను అధికారుల చేత కూల్చివేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పోరేషన్‌లో ఎక్కడ అక్రమ నిర్మాణాలు చేపట్టినా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి...

**సంక్షేమ వసతి గృహాలలో వసతుల కల్పన పై అధికారులతో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సమీక్ష...**



మహబూబాబాద్/గార్ల /జూన్ 19/అక్షరం న్యూస్...

సంక్షేమ వసతి గృహాలలో వసతుల కల్పన పై అధికారులతో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సమీక్ష నిర్వహించారు.మహబూబాబాద్ జిల్లా,కలెక్టర్ కార్యాలయం లోని తన చాంబర్ లో జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలలో వసతుల కల్పనపై అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, హాస్టళ్లను అధికారులు తనిఖీ చేసి వసతి గృహాలలో ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థుల హాజరు శాతాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. హాస్టళ్లలో విద్యార్థులకు నిర్దేశించిన మెనూ మేరకు నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తుండడంతో పాటు వసతి గదులు, స్టడీ రూమ్‌లు, స్నానపు గదులు, ఎలక్ట్రిసిటీ, వానాకాలం కావున చుట్టుపక్కల పరిసరాల పరిశుభ్రతపై పర్యవేక్షించాలన్నారు. ఎటువంటి నిర్లక్ష్యం వహించకుండా అధికారులు క్రింది స్థాయి సిబ్బందితో పని చేయించాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో ట్రైబల్ వెల్ఫేర్ డి.డి ఎర్రయ్య, సి.పి.ఓ సుబ్బారావు,ఎస్.సి, బి.సి, మైనారిటీ డెవలప్మెంట్ అధికారులు బాలరాజు, నరసింహస్వామి, శ్రీనివాసరావు, ఆర్.సి.ఓ రాజ్యలక్ష్మి, డి.ఈ.ఓ రామారావు,జి.సి.జి.డి.ఓ విజయకుమారి, డి.సి.ఓ జయశ్రీ, అనిత పాల్గొన్నారు.

## రేపు జర్నలిస్ట్ యూనియన్ సమావేశం

**మండల యూనియన్ బాధ్యులు మాట్ల హరికుమార్**

హనుమకొండ/భీమదేవరపల్లి/జూన్ 19(అక్షరం న్యూస్):



హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో రేపు జర్నలిస్ట్ యూనియన్ సమావేశం నిర్వహిస్తున్నట్లు యూనియన్ బాధ్యులు మాట్ల హరికుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ముల్కనూర్ రైతు వేదిక వద్ద జర్నలిస్ట్ యూనియన్ సమావేశం ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు త్వరలో కొత్త పాలసీ తీసుకువస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారని తెలిపారు. కాగా జర్నలిస్టుల సంక్షేమం కోసం కొత్త పాలసీని త్వరలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో జర్నలిస్టులు ఐక్యంగా ఉండవలసిన అవసరం ఉందని, ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ఇండ్లు, ఇంటి స్థలాలు సాధించుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జర్నలిస్టుల సమస్యలపై చర్చించనున్నట్లు స్పష్టం చేశారు. మండలంలోని జర్నలిస్టులందరూ ఏకతాటిపైకి వచ్చి ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ప్రజాపాలన దరఖాస్తుల్లో తప్పులను సరిదిద్దుకోవాలి : మణికొండ మున్సిపల్ కమిషనర్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జూన్ 19/ అక్షరం న్యూస్ : ప్రజల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన దరఖాస్తులో తప్పులు ఏవైనా ఉంటే సరిదిద్దుకోవడానికి అవకాశాన్ని కల్పిస్తున్నట్లు మణికొండ మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ అన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ప్రజలు సమర్పించిన దరఖాస్తులలో ఏమైనా తప్పులు ఉంటే సరి చూసుకోవాలన్నారు. అవసరమైతే వాటిని సరిచేసుకోవడానికి మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేకంగా కౌంటర్ ఏర్పాటు చేస్తున్నామని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగించుకోవాలని సూచించారు.

## చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో వీల్ చైర్ పంపిణీ. ..



మంగపేట/నాగారం వెంకటాపురం/జూన్ 19/ అక్షరం న్యూస్:-

మండలంలోని వి ఆర్ కె పురం గ్రామపంచా యతీకి చెందిన దర్ర సునీత అనే మహిళ ప్రమా దవశాత్తు గాయ పడడంతో తన కాలును వైద్యులు తొలగించడం జరిగింది.కాలు కోల్పో యిన సునీతకు వీల్ చైర్ అందించడం కోసం చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు చిడెం సాయి ప్రకాష్ దాతల సహా యాన్ని అభ్యర్థించాడు.విషయం తెలుసుకున్న వెంకటాపురం సిఐ బండారు కుమార్ మానవతా దృక్పథంతో స్పందించి దర్ర సునీతకు రెండు చక్రాల కుర్చీని అందించవలసినదిగా స్వచ్ఛంద సేవా సంస్థకు బహుకరించారు.సునీత కోసం కోసం సేకరించిన డబ్బులను సేవా కార్యక్రమా లకు వాడ వలసిందిగా సూచించారు.చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ఎదిర వైద్యాధికారిణి భవ్య శ్రీ చేతుల మీదుగా సునీతకు వీల్ చైర్ ను అందించారు.సిఐ బండా రి కుమార్ కు దర్ర సునీత,వి ఆర్ కె పురం గ్రామ స్తులు,ఫౌండేషన్ తరపున సభ్యులు ధన్య వాదా లు తెలిపారు.ఈ కార్యక్రమంలో చిడెం సాయి తేజ,పిహెచ్ఎన్ యాక లక్ష్మి,యువజన కాంగ్రెస్ నాయకులు రావుల నాని,విఆర్కె పురం గ్రామ స్తులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకు పథకాలు అందేలా చూస్తా : రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జూన్ 19/ అక్షరం న్యూస్ : రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రజలకు అండగా ఉంటానని నియోజకవర్గం శాసనసభ్యులు టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. బుధవారం రాజేంద్రనగర్ తహశీల్దార్ కార్యాలయంలో కల్యాణలక్ష్మి,షాదీముబారక్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ప్రజలకు అండగా ఉంటానన్నారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ వంటి పథకాలను అర్హులకు అందేలా చూస్తున్నానన్నారు. ఎవరికి ఎలాంటి సమస్యలు ఎదురైనా తన దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బొమ్మ రాములు, నాయబ్ తహశీల్దార్ క్రాంతికుమార్, రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పడమటి శ్రీధర్ రెడ్డి, మైలర్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు టీ.ప్రేమ్ గౌడ్. రాజేంద్రనగర్ అధ్యక్షులు పి.దర్మారెడ్డి, లక్ష్మిరాజ్, యద్దమ్మ, ఫహీం భాయ్, ఎన్ను శ్రీనివాస్ రెడ్డి, యంజాల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టంపై అవగాహన




కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి /జూన్19/అక్షరం న్యూస్: ఎల్లారెడ్డి పట్టణంలోని ట్రై బల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో బు ధవారం సమాచార హక్కు చట్టం రాష్ట్ర డై రెక్టర్ మాజీ న్యాయమూర్తి సలీం ఆధ్వర్యం లో విద్యార్థులకు సమాచార హక్కు చట్టం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స మాచార హక్కు చట్టం దేశ పౌరులందరికీ వర్తిస్తుందని సమాచారం పొందే హక్కు అ త్యంత ఆవశ్యకమైనదని తెలిపారు విద్య వైజ్ఞానిక అంశాలతో పాటు సమాచార హ క్కు చట్టం విద్యా హక్కు చట్టం బాల కార్మి కుల రద్దు చట్టం బాల్య వివాహం రద్దు చ ట్టం పౌర సంరక్షణ సంబంధిత చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు అనంతరం జోనల్ కార్యదర్శి లెగ్గేల రాజు జిల్లా సలహాదారుడు దండగుల లింగమ య్య ఆయా చట్టాల గురించి విద్యార్థులకు వివరించారు ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు మొహమ్మద్ ఇంతి యాజ్ ప్రతినిధులు మొహమ్మద్ మక్సూధ్ అలీ మంచు శివకుమార్ తదితరులు కళా శాల సిబ్బంది పాల్గొన్నారు

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జూన్ 19/అక్షరం న్యూస్: ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రె స్ పార్టీ నాయకులు బుధవారం రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వ హించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మి ఠాయిలు పంచుకున్నారు అనంతరం స్థాని క ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకుపండ్లను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మునిసి పల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ జెడ్పిటిసి ఉషా గౌడ్ కురుమ సాయిబాబా గయాజుద్దీన్ చెన్న లక్ష్మణ్ ప్రశాంత్ గౌడ్ ఇంతియాజ్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పా ల్గొన్నారు

# గోదావరి వరదలపై అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**ముంపు ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జూన్ 19/ అక్షరం న్యూస్ : గోదావరి వరదలు ముంపునకు గురి అయ్యే మండలాలు మరియు గ్రామాలను వరదలు తాకిడి ఎంత మేరకు ఉంటుందో అంచనా వేసుకొని సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్, ఇన్చార్జి ప్రాజెక్టు ఆఫీసర్ జితేష్ వి పాటిల్ అధికారులకు ఆదేశించారు. బుధవారం నాడు భద్రాచలంలోని గోదావరి వరదలు వచ్చే ప్రదేశాలను ఆయన పరిశీలించారు. ముందుగా విస్సా కాంప్లెక్స్ లోని వరదలకు సంబంధించిన పంపింగ్ మోటార్లను మరియు వరద ఎక్కువైనప్పుడు గోదావరిలోకి వదిలే కనెక్షన్ సంబంధించిన పరికరాలను ఆయన స్వయంగా పరిశీలించారు. అనంతరం కూనవరం రోడ్డులో కొత్తగా నిర్మించే కరకట్ట ప్రదేశాలను వరద ముంపునకు గురి అయ్యే కొత్త కాలనీలను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ గోదావరి వరద పెరిగిన కొద్దీ సి డబ్ల్యు సి అధికారులు గంటకు ఒకసారి లెవెల్ చూస్తూ ఉండాలని, వరద పెరిగే కొద్దీ నీటిని ప్రత్యేకమైన మోటార్లు అమర్చి వాటి ద్వారా గోదావరిలోకి నీటిని వదిలి వేస్తూ ఉండాలని అవసరమైతే మోటార్లు అదనంగా ఉంచుకోవాలని అన్నారు. గోదావరి వరదలు పెరిగిన కొద్దీ జనాలకు ఇబ్బంది లేకుండా చూడాలని, ప్రజలు ఎవరిని గోదావరి కరకట్ట వైపు రాకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఇరిగేషన్ అధికారులు సి డబ్ల్యు సి అధికారులు ఏమాత్రం అజాగ్రత్త చేసిన జరగవలసిన నష్టం జరిగిపోతుందని, అందుకు ముందుగానే ప్రమాదాన్ని పసిగట్టి అవసరమైన సామాగ్రి అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. త్వరలో గిరిజన గ్రామాలు వరద తాకిడికి గురికాకుండా ప్రత్యేక చర్యలతో పాటు శాశ్వత పరిష్కారం చేపట్టాలని, అందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆయన అన్నారు. ఇప్పటినుండే పునరావాస కేంద్రాలు అవసరమైన చోట ఏర్పాట్లు చేసుకోవాలని, గ్రామాలలో వరద వచ్చే సూచనలు ఉన్నాయని తెలవ గానే ప్రజలు పునరావాస కేంద్రాలకు వెళ్లే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని, ఏమాత్రం వరద వచ్చిన వెంటనే ఆ గ్రామాలలోని ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించడానికి నిర్దిష్టమైన ప్రణాళికలు సంబంధిత అధికారులు తయారు చేసుకోవాలని అన్నారు. వరద తాకిడికి గురి అయ్యే గ్రామాల ప్రజలకు, పశువులకు ప్రాణ నష్టం జరగకుండా చూడాలని అన్నారు. అలాగే వర్షాలు పడినప్పుడు నీరు డ్రైనేజీలలో నిలవ ఉండ కుండా త్వరగా బయటికి వెళ్లిపోయే విధంగా గ్రామపంచాయతీ అధికారులు చర్యలు చేపట్టాలని, ఏమాత్రం డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోతే నీరు నిలిచిపోయి ఇండ్లలోకి నీరు వచ్చే అవకాశం ఉందని ఆ దిశగా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ పరితోస్ పంకజ్, ఆర్డీవో దామోదర్ రావు, ఇరిగేషన్ ఈ ఈ రాంప్రసాద్, డి ఈ వెంకటేశ్వరరావు, డిపిఓ సుధీర్, తాసిల్దార్ శ్రీనివాసరావు, గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాసరావు, మరియు ఇతర శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతో సికిల్ సెల్ అనీమియా ను నిర్మూలించవచ్చు



భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జూన్ 19/ అక్షరం న్యూస్ : సికిల్ సెల్ అనీమియా ఏజెన్సీ ప్రాంతంలోని ఆదివాసి గిరిజన గూడెంలలోని గిరిజన పిల్లలకు ఎక్కువగా వారసత్వంగా సంక్రమిస్తుందని వ్యాధి లక్షణాలు సంక్రమించిన పిల్లలనుంచి పెద్దల వరకు త్వరగా గుర్తించి సరైన వైద్య చికిత్సలు తీసుకుంటే వెంటనే నయమైపోతుందని భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు అన్నారు. బుధవారం నాడు ప్రపంచ సికిల్ సెల్ అనిమియా దినోత్సవం సందర్భంగా ఐటీడీఏ ప్రాంగణంలోని గిరిజన భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన జిల్లా కలెక్టర్ మరియు ఇతర శాఖల అధికారుల సమక్షంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ సికిల్ సెల్ అనీమియా వ్యాధి ప్రాణాంతకమైనది కాదని, ఈ వ్యాధి జన్యుపరంగా కాకుండా తల్లిదండ్రుల నుండి సంక్రమిస్తుందని ముఖ్యంగా మన శరీరంలో ఎర్ర రక్త కణాలు 120 రోజులకి నశించి తిరిగి కొత్త రక్త కణాలు వస్తుంటాయని,ఈ వ్యాధి సోకిన వారికి 20 రోజులలోనే ఎర్ర రక్త కణాలు నశించి మన శరీరానికి అంతా పాకిపోయి రక్తహీనత, విపరీతమైన నొప్పి, చేతులు కాళ్లు వాపు, ఇన్ఫెక్షన్లు రావడం, పెరుగుదలలో జాప్యం జరగడం, దృష్టి సమస్యలు, అవయవ నష్టం, అంధత్వం, తీవ్రమైన చాతినొప్పి గుండె జబ్బులు, అల్సర్ వంటి వ్యాధులు సంభవిస్తాయని, త్వరగా గుర్తించి సరైన చికిత్సలు చేసుకుంటే ఎటువంటి వ్యాధులు దరి చేరవని అన్నారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు ముందుగా సికిల్ సెల్ అనిమీయ టెస్టింగులు చేయించుకోవాలని , పొరపాటున వ్యాధి లక్షణాలు కనిపిస్తే సరైన వైద్యం తీసుకుంటే పుట్టే బిడ్డ ఆరోగ్యవంతులుగా పుడతారని అన్నారు. ఆదివాసి గిరిజన గ్రామాలలో ఈ వ్యాధి గురించి ఎక్కువగా గిరిజనులకు అవగాహన కల్పించి తప్పనిసరిగా సికిల్ సెల్ అనిమీయ టెస్టింగులు చేయించుకునే విధంగా వైద్య సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. మారుమూల ప్రాంతాల్లో ఉండే గిరిజనులు ఎక్కువ శాతం మూఢనమ్మకాలను నమ్మి సరైన వైద్యం చేయించుకోలేరని వారిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. భారత ప్రభుత్వం గిరిజన మంత్రిత్వ వ్యవహారాల శాఖ, తెలంగాణ ప్రభుత్వం, గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి గిరిజన సంక్షేమం కొరకు ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమం నేటి నుంచి పది రోజుల వరకు అన్ని పీహెచ్సీలలో, సబ్ సెంటర్లలో, అంగన్వాడి సెంటర్లలో, పాఠశాలల్లో ముఖ్యమైన కూడళ్లలో సికిల్ సెల్ అనీమియా టెస్టింగ్లు నిర్వహిస్తారని, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా టెస్టింగులు చేయించుకొని వ్యాధి లక్షణాలు ఉంటే సరైన చికిత్సలు తీసుకోవాలని ఆయన అన్నారు.

అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ ఆదివాసి గిరిజన గ్రామాలలోని గిరిజన పిల్లల కొరకు ఈ యొక్క కార్యక్రమం ప్రత్యేకంగా రూపొందించబడినదని, జూలై 2023 నుండి ఈ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని, 2047 సంవత్సరం నాటికి ట్రైబల్ ఏరియాలోని గిరిజనులకు ఎటువంటి వ్యాధులు శోక కుండా ముఖ్యంగా సికిల్ సేల్ అనిమీయ వ్యాధిని పారదోలడానికి ఈ మహత్తర కార్యాన్ని చేపట్టడం జరిగిందని, అదేవిధంగా 17 రాష్ట్రాల్లో ప్రభావితం అయిన ఈ వ్యాధిని నామరూపం లేకుండా చేయడానికి ముఖ్యంగా 0 నుండి ఆయన 40 సంవత్సరాలు లోపు ప్రజలకు ముఖ్యంగా గిరిజనులకు స్క్రీనింగ్ టెస్టులు చేయించాలని అన్నారు. ఆదివాసి గిరిజన గూడెంలలో మంచినీరు సరిగా లభ్యం గాని గ్రామాల వారికి తప్పకుండా ఈ వ్యాధి సంక్రమిస్తుందని, అటువంటి చోట తప్పనిసరిగా వైద్య ఆరోగ్యశాఖ ద్వారా క్యాంపులు నిర్వహించి ప్రతి ఒక్కరికి స్కానింగ్ టెస్ట్ లు నిర్వహించాలని అన్నారు. ఆశ్రమ పాఠశాలల్లో, ఈఎంఆర్ ఎస్, గురుకుల పాఠశాలలో, జిల్లా పరిషత్ పాఠశాలల్లో, అంగన్వాడి స్కూల్ లలో, చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు తప్పనిసరిగా మీ తల్లిదండ్రులకు మరియు మీ చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు అవగాహన కలిగించి సికిల్ సెల్ అనీమియా టెస్టులు చేయించుకునే విధంగా చూడాలని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖ తరపున 2700 టెస్టింగ్ కిట్లు సరఫరా చేసామని , రోజుకి 25 మంది చొప్పున అన్నిచోట్ల టెస్టింగులు నిర్వహించి అందరికీ చికిత్సలు అందిస్తారని ఈ యొక్క కార్యక్రమం 15 రోజులలో పూర్తి చేయడానికి సంకల్పించామని, కావున అధికారులు ,అనధికారులు విద్యార్థిని విద్యార్థులు అందరూ వైద్యశాఖ సిబ్బందికి సహకారం అందించి సికిల్ సెల్ అనీమియా వ్యాధి దరిచేరకుండా చూడాలని ఆయన అన్నారు. అనంతరం గిరిజన సంక్షేమ శాఖ ట్రైకర్ జిఎం శంకర్రావు మాట్లాడుతూ సికీల్ సెల్ వ్యాధి అనేది హిమోగ్లోబిన్ చేసే రుగ్మతల యొక్క సమూహామని, హిమోగ్లోబిన్ శరీరంలోని వివిధ కణాలకు ఆక్సిజన్ సరఫరా చేయడంలో బాధ్యత వహిస్తుందని, అసాధారణమైన హిమోగ్లోబిన్ మొలిక్యుల్స్ అణువుల వలన వారసత్వంగా సంక్రమించే ఒక రుగ్మత అని, ఇది ఎర్ర రక్త కణాలను కొడవలి లేదా చంద్రవంక ఆకారంలోకి మారుస్తుందని, సికిల్ కణాలు పొంగే గుణాన్ని తక్కువగా కలిగి ఉంటాయని అందువలన చిన్న రక్తనాళాల గుండా వెళుతున్నప్పుడు అవి పగిలిపోయి విచ్ఛిన్నమైపోతాయని, దీని ఫలితంగా ఎర్ర రక్త కణాల సంఖ్య తగ్గి రక్తహీనతకు దారితీస్తుందని ఆయన అన్నారు. ఈ వ్యాధి సంక్రమించకుండా ఉండాలంటే ప్రతి రోజు క్రమం తప్పకుండా నీటిని పుష్కలంగా తాగాలని, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని, హిమోగ్లోబిన్ కు మేలు చేసే పండ్లను ఎక్కువ శాతం తీసుకోవాలని, క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని అన్నారు. ఈ విధంగా జాగ్రత్తలు పాటిస్తే ఎటువంటి రోగాలు దరి చేరవని ఆయన అన్నారు.అనంతరం సికిల్ సెల్ అనిమీయ టెస్టింగులు చేయించుకున్న గర్భిణీ మహిళలకు కార్డులు అందించారు. ఈ సందర్భంగా సికిల్ సెల్ అనీమియా బ్రోచర్స్ పాంప్లెంట్లు మరియు టెస్టింగ్ కి సంబంధించిన మెడికల్ క్యాంపును పరిశీలించారు. సికిల్ సెల్ అనిమీయ లక్షణాలు ఏ విధంగా ప్రజలకు సోకుతుంది అనే అంశాల గురించి కళాజాత ద్వారా విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ ,ఆర్డీవో దామోదర్ రావు,డి ఎం హెచ్ ఓ శిరీష ,డిడి ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ , ఎడిఎంహెచ్వో భాస్కర్ ,ఏసీఎంవో రమణయ్య, ఏపీవో పవర్ మునీర్ పాషా, డిటిఆర్వైఎఫ్ఆర్ శ్రీనివాస్ ,ఎస్ఓ సురేష్ బాబు, మరియు ఇతర శాఖల అధికారులు వైద్య సిబ్బంది వీడి కళాశాల విద్యార్థినిలు తదితరులు పాఠశాల విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులతో కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్

**విద్యార్థులకు పోష్టికరమైన ఆహారాన్ని అందించాలి**



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /జూన్ 19/ అక్షరం న్యూస్ : గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినిలకు మెనూ ప్రకారం పుష్టికరమైన ఆహారము అందించి వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఇన్చార్జి ప్రాజెక్టు ఆఫీసర్ జితేష్ వి పాటిల్ అన్నారు. బుధవారం నాడు భద్రాచలంలోని గిరిజన సంక్షేమ బాలికల ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. విద్యార్థులతో కలిసి ఆయన భోజనం చేసి మెనూ ప్రకారం ప్రతిరోజు భోజనం పెడుతున్నది లేనిది విద్యార్థులను అడిగి తెలుసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ వేసవి సెలవులకు ఇండ్లకు వెళ్లి తిరిగి పాఠశాలల్లో చేరిన విద్యార్థినిల పట్ల ప్రధానోపాధ్యాయులు, వార్డెన్లు వారి యొక్క ఆరోగ్య స్థితిగతులను గమనిస్తూ ఉండాలని, వాతావరణం మరియు స్థలం మార్పు వలన పిల్లల యొక్క ఆరోగ్యములో మార్పులు సంభవిస్తాయని గమనిస్తూ ఉండాలని, ఎవరైనా పిల్లలు అస్వస్థతకు గురి అయితే వెంటనే వైద్య పరీక్షలు చేయించాలని అన్నారు. పాఠశాలల్లో ముఖ్యంగా విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా టాయిలెట్, మంచినీరు, బాత్రూమ్స్, కరెంటు, ట్యూబ్ లైట్లు, ఫ్యాన్లు, తప్పనిసరిగా ఉండాలని అన్నారు. వర్షాకాలం నడుస్తున్నందున పిల్లలు రాత్రిపూట బయటకు రాకుండా చూడాలని, విషపూరితమైన క్రిమి, కీటకాలు, పాములు, తేళ్లు సంచరిస్తూ ఉంటాయని సంబంధిత సిబ్బంది ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, ఆయన సిబ్బందికి సూచించారు. ప్రస్తుతం పాఠశాల నిర్వహణ తీరు చాలా బాగుందని, ఇదేవిధంగా ప్రతిరోజు పిల్లలకు మెనూ ప్రకారం భోజనం అందించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో దామోదర్ రావు, డి డి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ , ఏసీఎంవో రమణయ్య, ఏ టి డి ఓ నరసింహారావు, పాఠశాల హెచ్ఎం సుభద్ర, తాసిల్దార్ శ్రీనివాస్, ఈవో జిపి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# కల్కి విడుదలకు ముందే సర్‌ప్రైజ్‌లు

## అలనాటి నటి శోభన లుక్ విడుదల

'కల్కి' విడుదలకు ముందు సర్‌ప్రైజ్‌లు ఉంటాయని దర్శకుడు నాగ్‌అశ్విన్ గతంలో ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. విడుదల తేదీ దగ్గరపడుతుండడంతో ఒక్కో సర్‌ప్రైజ్‌ను రివీల్ చేస్తూ అభిమానుల్లో జోష్ నింపుతున్నారు. తాజాగా ఇందులో అలనాటి నటి శోభన ఉన్నట్లు తెలుపుతూ పోస్టర్ విడుదల చేశారు. ప్రభాస్ హీరోగా నాగ్‌అశ్విన్ తెరకెక్కిస్తున్న ఈ సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్‌లో ఇప్పటికే వివిధ భాషలకు చెందిన పలువురు అగ్ర నటీనటులు భాగమయ్యారు. ఇప్పుడు అలనాటి నటి శోభన కూడా ఈ ప్రాజెక్ట్‌లో ఉన్నారంటూ ఆమె లుక్‌ను విడుదల చేశారు. 'ఆమె పూర్వీకులు కూడా ఆమెలానే వేచి ఉన్నారు' అనే క్యాప్షన్‌ను జోడించారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో 'కల్కి'లోని అతిథి పాత్రల గురించి చెప్పాలని నాగ్ అశ్విన్‌ను అడగ్గా 'వేచి ఉండండి' అని ఆయన నవ్వుతూ బదులిచ్చారు. ఇప్పుడు విడుదలకు మరో 8 రోజులే ఉండడంతో ప్రమోషన్‌లో భాగంగా ఒక్కో పాత్రను రివీల్ చేస్తున్నట్లు తెలుస్తుంది. ఒకప్పుడు అగ్ర హీరోల సరసన నటించి మెప్పించిన శోభన తెలుగులో చివరిసారి 2006లో వచ్చిన 'గేమ్'లో కనిపించారు. మళ్లీ 18 ఏళ్ల తర్వాత 'కల్కి 2898 ఏడీ' తో టాలీవుడ్‌కు రీ ఎంట్రీ ఇవ్వనుండడం విశేషం. తెలుగు రాష్ట్రాల్లోనూ ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించనున్నారు. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన రానుందని వార్తలు వినిపిస్తున్నాయి. ఈ చిత్రంలో ప్రభాస్ భైరవగా, అమితాబ్ బచ్చన్ అశ్వత్థామగా నటించారు. సీనియర్ హీరో కమల్‌హాసన్ విలన్ పాత్రలో కనిపించనున్నారు. దిశా పటానీ రోక్సీ పాత్రతో అలరించనున్నారు.

# పర్యావరణ విధ్వంసంపై యుద్ధం చేయాలి

జూన్ 19/ అక్షరం న్యూస్:-

ప్రపంచవ్యాప్తంగా విపరీత వాతావరణ పరిస్థితులు చూస్తున్నాం. కొండలను ధ్వంసం చేస్తున్నాం. చెట్లను నరికి వేస్తున్నాం. చెరువులను కాలువలను మింగేశాం. అడవులను విధ్వంసం చేశాం.వన్యప్రాణులను మింగేశాం. అందుకే వర్షాకాలంలో ఎండాకాలం చూస్తున్నాం. నైరుతి రుతుపవనాలు ప్రవేశించినా పూర్తి స్థాయి వర్షాల జాడలేకుండా పోయింది. భూమ్మీద రోజురోజుకీ పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, అకాల వర్షాలు, తుపానులు, పిడుగులు వంటి విపత్తులను పరిశీలిస్తే రానున్న రోజులలో భూగోళంపై సమస్త జీవరాశుల ఉనికి ఎలా ఉంటుందో ఏమో అనే సందేహం కలుగుక మానదు. వీటికి ఎన్నో కారణాలు ఉన్నప్పటికీ కారణం ప్రకృతి విధ్వంసం..మానవ తప్పిదాలే అని చెప్పక తప్పదు. మనిషి తన స్వార్థంకోసం పర్యావరణ విధ్వంసానికి కారణమవుతున్నాడు. పుడమిని కాలుష్యమయం చేసి ప్రకృతి పట్ల తీసుకొన్న అనాలోచిత చర్యలు ఫలితమే ఈ విపత్తులు. విపరీతమైన ప్లాస్టిక్ వినియోగం కూడా పర్యావరణాన్ని దబ్బతీస్తోంది. మానవుడు తనంతట తాను ప్రకృతి విధ్వంసానికి పాల్పడుతున్నా..పాలకులు చర్యలకు ఉపక్రమించడం లేదు. వరదలు,విపరీతమైన ఎండలు ప్రకృతి విధ్వంసం వల్ల..మానవ జనాభా విస్ఫోటనం వల్లనే అని తెలిసీ దిద్దుబాటు చర్యలు మాత్రం తీసుకోవడం లేదు. అందుకే వానాకాలం ఎండలకు జనం పిట్టల్లా రాలడం అంటే ఎట్లుంటుందో ఇప్పుడు తెలుస్తోంది.జూన్ నెల సగం గడిచినా ఎండా, ఉక్కపోతలు తగ్గడం లేదు. దీంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఉత్తరం,దక్షిణం, పశ్చిమం,తూర్పు అని తేడా లేకుండా దేశమంతా తీవ్ర మంచినీటి సమస్యలను ఎదుర్కొంటోంది. ఉత్తర భారతంలోని చాలా ప్రాంతాల్లో అసాధారణ వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ వేసవిలో ఉష్ణోగ్రతలు తీవ్రంగా ఉన్నందున గుండెపోటు మరణాలూ సంభవించాయి. ఉష్ణోగ్రతలు తీవ్రంగా ఉన్న కారణంగా దీర్ఘకాల రోగుల మరణాల శాతం పెరుగుతుందంటున్నారు. ఈ క్రమంలో మనమంతా ప్రకృతి విధ్వంసం, పర్యావరణ విధ్వంసం, కాలుష్యం వల్ల కలుగుతున్న అనర్థాలపై పాఠాలు నేర్చుకోవాలి. కనీసం ఇప్పటి నుంచి దిద్దుబాటు చర్యలను కఠినంగా అలవాటు చేస్తే ఓ వందేళ్లకు గానీ సమస్యకు పరిష్కారం దొరకదు. ప్లాస్టిక్ మన ఆరోగ్యానికి ప్రమాదమని తెలిసినా దీని వినియోగాన్ని తగ్గించుకోపోలేకపోతున్నాం. వీధులు, మురికి కాలువలు ప్లాస్టిక్ చెత్తతో నిండుతున్నాయి. నదులు,సముద్రాల్లో కూడా ప్లాస్టిక్‌ను నింపేస్తున్నాం. భూము, సముద్రానలు ఓ డంప్‌యార్డుగా చేసేస్తున్నాం. ఇటువంటి ప్లాస్టిక్ భూమిలో కలవడానికి సుమారు వెయ్యి సంవత్సరాలు పడుతుంది. దీని మూలంగా నేల కాలుష్యం జరిగి భూగర్భ జలాలు విష పూరితం అవుతున్నాయి. కాల్చితే పర్యావరణ కాలుష్యం జరుగుతుంది. పర్యావరణ సమతల్యత దెబ్బతిని దీని వలన తరచూ అడవులు కాలిపోతున్నాయి. ప్రతి సంవత్సరం 8 మిలియన్ టన్నుల కంటే ఎక్కువ ప్లాస్టిక్ సముద్రాలలో కలుస్తుంది. సముద్ర ఉపరితలంలో 40శాతం ప్లాస్టిక్ చెత్తతో కప్పబడి ఉన్నదని, ఇది ఇలా కొనసాగితే 2030 సంవత్సరం నాటికి సముద్రంలో చేపల కంటే ఎక్కువ ప్లాస్టిక్ ఉంటుందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలు సముద్రంలో వున్న జంతువులు, చేపలు శరీరంలోనికి ప్రవేశించి పర్యావరణానికి ఎంతో హాని కలిగిస్తున్నాయి. ఇది ఇలాగే కొనసాగితే 2030 నాటికి 619 మిలియన్ టన్నులు అవుతుందని శాస్త్రవేత్తలు అంచనా వేశారు. పెన్నుల నుండి ఎలక్ట్రానిక్ పరికరాలు, బొమ్మలు, ఆహార నిల్వకి ఉపయోగించే కవర్లు, ఆట వస్తువులు పి.వి.సి పైపులు, గ్లాసులు మొదలైన వస్తువులు ప్లాస్టిక్‌తోనే తయారవుతున్నాయి.ప్లాస్టిక్ చౌకగాను, సౌకర్యవంతంగా ఉండడం వలన మన జీవితంలో భాగంగా చేసుకున్నాం. ప్లాస్టిక్ వ్యర్థాల వలన మానవునికి, పర్యావరణకి వచ్చే ముప్పు అంతాఇంతా కాదు.

ప్లాస్టిక్ మన జీవితాలని ఛిన్నాభిన్నం చేస్తున్నదని తెలిసినా ప్రభుత్వాలు వాటిని నిషేధించడం లేదు. ఉత్పత్తుల పై ఆంక్షలు విధించడం లేదు. దీనిపై ప్రపంచమంతా మేల్కోవాలి. ప్లాస్టిక్ వ్యర్థాలను నిషేధించాలి. ప్లాస్టిక్ ఉత్పత్తలను నిషేధించాలి. పర్యావరణ విధ్వంసానికి కారణమవుతున్న చర్యలను నిషేధించాలి. అప్పుడే ఈ భూమ్మీద మనగలుగుతామని గుర్తించాలి. అందుకు ప్రజలుగా మనమంతా వ్యక్తిగతంగా శ్రద్ధ పెట్టాలి. ప్లాస్టిక్‌పై యుద్ధం ప్రకటించారు. ప్లాస్టిక్ వాడకాలను నిషేధించుకోవాలి. ప్రభుత్వాలు కూడా పర్యావరణం కోసం యుద్ధప్రాతిపదికన చర్యలకు సిద్దపడాలి. కఠిన చట్టాలను చేయాలి. మొక్కలను పెంచడం, చెట్లు నరకకుండా చూడడం, కొండలు,గుట్టలను పరిరక్షించడం , ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించడం వంటి కఠిన చర్యలకు దిగాలి. ఢిల్లీ సమీపంలో పంట వ్యర్థాలను కాల్చడం ద్వారా పర్యావరణం దెబ్బతింటోంది. గాలిలో ఆక్సిజన్ శాతం తగ్గిపోతోంది. ఇవన్నీ అడ్డుకోవాల్సిఉంది. ఇందుకు ఓ కమిటీని వేసి అధ్యయనం చేయించాలి. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలి. ఫ్రాన్స్ డిక్లరేషన్ తూచ తప్పకుండా అమలయ్యేలా చేయాలి. ప్రజల్లో చైతన్యం తీసుకుని రావాలి. నిరంతరం ప్రచార కార్యక్రమాలు చేపట్టాలి. సామాజిక మాధ్యమాలు, టివిలు, పత్రికల్లో పర్యావరణ పరిరక్షణకు ప్రచారం చేయాలి. అప్పుడే సత్ఫలితాలను సాధించగలం. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇదో సవాల్‌గా తీసుకుని పర్యావరణ పరిరక్షణకు పెద్ద ఎత్తున ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉంది.

# లోక్‌సభ స్పీకర్ పదవిపై తేల్చని బిజెపి

### అంతర్గతంగా పార్టీలో మంత్రుల చర్చ

### డిప్యూటి కోసం పట్టుబడుతున్న ఇండి కూటమి

### మోడీ చ్చించిన తరవాతే అభ్యర్థిపై స్పష్టత

న్యూఢిల్లీ,జూన్19(అక్షరం న్యూస్:-

లోక్‌సభ స్పీకర్ సీటుపై సస్పెన్స్ కొనసాగుతూనే ఉంది. ఈ సారి ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన మేజిక్ ఫిగర్ సీట్లు బీజేపీకి సొంతంగా రాకపోవడంతో? లోక్‌సభ అధ్యక్ష పదవిపై రాజకీయం నడుస్తోంది.సార్వత్రిక ఎన్నికల్లో లోక్‌సభలో బలం పెంచుకున్న విపక్ష పార్టీలు.. ఈసారి స్పీకర్ ఎన్నికపై కన్నేశాయి. తమకు డిప్యూటీ స్పీకర్ పదవి ఇవ్వాలన్న డిమాండ్‌ను తెరపైకి తెస్తున్నాయి. ఒకవేళ అలా ఇవ్వకుంటే, స్పీకర్ ఎన్నిక నిర్వహించాలనే డిమాండ్‌ను గట్టిగా వినిపిస్తున్నాయి. దీంతో దశాబ్దాలుగా ఏకాభిప్రాయంతోనే జరుగుతున్న లోక్‌సభ స్పీకర్ ఎన్నిక సంప్రదాయానికి తెర పడుతుందా? అన్న చర్చ ఊపందుకుంది. ఇక ఈ నేపథ్యంలోనే ఎన్డీయే కూటమి నేతలు భేటీ కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. లోక్‌సభ ఎన్నికల్లో విజయం సాధించిన భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి, ముచ్చటగా మూడోసారి కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. హ్యాట్రిక్ విజయం సాధించిన నరేంద్ర మోదీ.. మూడోసారి భారతదేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. ఆయనతో పాటు 72 మంది కేంద్రమంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. కేంద్ర మంత్రులకు శాఖల కేటాయింపు సైతం పూర్తి అయ్యింది. దీంతో ఇప్పుడు లోక్‌సభ స్పీకర్ పదవిపై దేశ రాజకీయాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. లోక్‌సభ అధ్యక్ష పదవి ఏ పార్టీకి చెందిన వ్యక్తికి దక్కుతుందోనన్న ఆసక్తి అందరిలోనూ నెలకొంది.స్పీకర్, డిప్యూటీ స్పీకర్ విషయంలో ఎన్డీయే పక్షాలతో పాటు విపక్షాల్లోనూ ఏకాభిప్రాయం సాధించేలా ఎలా కసరత్తు సాగించాలనే దానిపై మంత్రులు చర్చించారు. అలాగే డిప్యూటీ స్పీకర్ కావాలంటున్న విపక్షకూటమి డిమాండ్‌ను ప్రధాని మోదీకే వదిలేశారు. మోడీతో చర్చించిన తరవాతనే స్పీకర్, డిప్యూటీ స్పీకర్ ఎవరన్నదానిపై క్లారిటీకి రానున్నట్లుగా తెలుస్తోంది. ఇక లోక్‌సభ స్పీకర్ ఎన్నిక విషయంలో ఏకాభిప్రాయం కోసం ఎన్‌డిఎ గట్టిగానే ప్రయత్నిస్తోంది. విపక్షాలను ఒకతాటిపైకి తెచ్చి తాము అనుకున్న వ్యక్తికే అధ్యక్ష పదవి ఇవ్వాలని ప్రయత్నం చేస్తోంది. మరోవైపు ఎన్డీఏ కూటమిలో కీ రోల్ ప్లే చేస్తున్న టీడీపీ, జేడీయూ పార్టీలు స్పీకర్ పదవిని ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. కేంద్ర కేబినెట్‌లో కూడా కీలకమైన హోంశాఖ, రక్షణ, ఆర్థిక, విదేశీ వంటి శాఖలన్నీ బీజేపీ తమ వద్దే ఉంచుకుంది. దీంతో స్పీకర్ పదవి ఎట్టి పరిస్థితుల్లో తమకు ఇవ్వాలని టీడీపీ, జేడీయూ కోరుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఈసారి ఇండియా కూటమి బలంగా ఉండటం, సభ వ్యవహారాలు నడపటం కీలకంగా మారడంతో? స్పీకర్ పదవిని బీజేపీకి చెందిన వ్యక్తికే ఇవ్వాలని కాషాయ పార్టీ హై కమాండ్ భావిస్తున్నట్లుగా జోరుగా ప్రచారం జరుగుతోంది.

లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా వారసులుగా బీజేపీ నేతలు ఆంధ్రప్రదేశ్‌కు దగ్గుబాటి పురందేశ్వరి పేరు బలంగా వినిపిస్తోంది. ఆమెతోపాటు ఒడిశా నుంచి బీజేపీలో చేరిన కటక్ ఎంపీ ఎంపీ భర్తృహరి మహతాబ్, రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి వసుంధరా రాజే పేర్లు ప్రముఖంగా వినిపిస్తుండగా.. ఓం బిర్లానే మరోసారి లోక్‌సభ స్పీకర్‌గా నియమించే అవకాశం ఉందంటూ జాతీయ మీడియా కథనాలు వెలుగులోకి వచ్చాయి. ఇక రాజ్యాంగ నిబంధనలు ప్రకారం కొత్త లోక్‌సభ మొదటి సారి సమావేశానికి ముందు స్పీకర్ పదవి ఖాళీ అవుతుంది. కొత్త ఎంపీలతో ప్రమాణస్వీకారం చేయించడానికి సభలోని సీనియర్ సభ్యుడిని ప్రొటెం స్పీకర్‌గా రాష్ట్రపతి నియమిస్తారు. ప్రొటెం స్పీకర్ రేసులో కాంగ్రెస్ సీనియర్ నేత కొడికున్నిల్ సురేశ్ పేరు ప్రముఖంగా వినిపిస్తుంది. ఎనిమిది సార్లు లోక్‌సభ సభ్యునిగా ఎన్నికైన సురేష్ పార్లమెంటరీ అనుభవం పరంగా అత్యంత సీనియర్ కావడం కలిసివచ్చే అంశం. మొత్తంగా ఎన్నికలో 233 స్థానాల్లో గెలుపొందిన విపక్ష ఇండియా కూటమి.. డిప్యూటీ స్పీకర్ పదవి విషయంలో తగ్గేదేలే అంటోంది. లేదంటే స్పీకర్ ఎన్నిక జరగాల్సిందేనన్న డిమాండ్ వినిపిస్తోంది.

# 21న తెలంగాణ కేబినేట్ భేటీ

### రుణమాఫీ తదితర అంశాలపై చర్చ

హైదరాబాద్,జూన్19((అక్షరం న్యూస్:-

తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు ఆగస్టులో రుణమాఫీ చేయాలన్న టార్గెట్ పెట్టుకున్న ప్రభుత్వం ఆ దిశగా కార్యచరణ వేగవంతం చేసింది. ఓవైపు నిధుల సమీకరణ చేస్తూనే... మరోవైపు అర్హులను తేల్చే పనిలో పడింది. ఇప్పటికే దీనిపై అధికారులు ఓ కార్యచరణ సిద్ధం చేశారని తెలుస్తోంది. వీటిపై నిర్ణయం తీసుకునేందుకు 21 రాష్ట్ర మంత్రి మండలి సమావేశం కానుంది. 21న జరిగే తెలంగాణ మంత్రిమండలి భేటీలో ముఖ్య అంశంగా రుణమాఫీ ఉంటుందని అంటున్నారు. ఈ విషయంపై సుదీర్ఘంగా చర్చించి కీలకమైన నిర్ణయం తీసుకోనున్నారు. ఎవరెవరికి రుణమాఫీ చేయాలి, నిధుల సమీకరణకు ఏం చేయాలనే విషయంపై కూలంకుశంగా చర్చించనున్నారు. జులై17 రుణమాఫీ పక్రియ ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు వార్తలు వస్తున్నాయి. జులై నుంచే వ్యవసాయ పనులు ఊపందుకోనున్నాయని అప్పటి నుంచి రుణాలు మాఫీ చేస్తే రైతులకు మేలు జరుగుతుందని భావిస్తున్నారట. జులై మధ్యలో రుణమాఫీ పక్రియను ప్రారంభించి.. ఆగస్టు 15 కల్లా పూర్తి చేయనున్నారు. పీఎం కిసాన్ పథకంలో ఉన్న రూల్స్ ప్రకారమే మొత్తం మూడు విడతల్లో అప్పులు తీర్చేయనున్నారని టాక్. పీఎం కిసాన్ సమ్మాన్ పథకం ప్రజాప్రతినిధులు, ఐటీ కడుతున్న వాళ్లకు, ప్రభుత్వ ఉద్యోగులకు వర్తించడం లేదు. ఇప్పుడు రుణమాఫీ కూడా వారి వచ్చే ఛాన్స్ లేదంటున్నారు.

## పోలీస్ శాఖలో ముగిసిన శిక్షణ తరగతులు



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ జూన్ 19/ అక్షరం న్యూస్ : భద్రాచలం ఏఎస్పీ పంకజ్ పారితోష్ ఆదేశాల మేరకు పి నాగరాజు సి ఐ మరియు పి వీ ఎన్ రావు ఎస్సై లు భద్రాచలం సబ్ డివిజన్ పరిధిలో గల పోలీస్ అధికారులకు కి జులై నుండి అమలులోనికి రానున్న నూతన చట్టాలు గురించి నిర్వహించిన శిక్షణా తరగతులు బుధవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా నిర్వహించిన ముగింపు కార్యక్రమం లో పాల్గొన్న ఏఎస్పీ పంకజ్ పారితోష్ మాట్లాడుతూ జూలై నెల నుండి నూతన చట్టాలు అమల్లోకి వస్తున్న నేపథ్యంలో ప్రతి పోలీసు అధికారి వాటిపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్న ఉద్దేశంతో ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించామని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణతో పాటు సామాన్య ప్రజల రక్షణ కొరకు ప్రభుత్వ తీసుకొస్తున్న నూతన చట్టాలను పకడ్బందీగా అమలు చేయవలసిన బాధ్యత ప్రతి పోలీస్ అధికారిపై ఉందని స్పష్టం చేశారు. నాలుగు రోజులపాటు నిర్వహించిన శిక్షణలో చట్టాలపై పూర్తి అవగాహన పోలీసు అధికారులకు వచ్చిందని ఆయన అభిప్రాయపడ్డారు. అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న పోలీస్ అధికారులకు సర్టిఫికెట్లు ప్రదానం చేసి ఈ యొక్క ట్రైనింగ్ లో ప్రతిభ కనపరిచిన ఆఫీసర్స్ కి జ్ఞాపిక ఇచ్చి అభినందించారు

## నులి పురుగులను నివారించాలి



ములుగు/వాజీడు-వెంకటాపురం/జూన్ 19/ అక్షరం న్యూస్:-

చిన్నారులు ఆరోగ్యవంతంగా ఎదగాలంటే నులిపురుగులను నివారించాలని వాజేడు మండల వైద్యాధికారి కొమరం మహేంద్ర అన్నారు.బుధవారం పల్లె దవాఖాన వైద్యులు గ్యానస ఆధ్వర్యంలో మండల పరిధిలోని ప్రగల్లపల్లి,జగన్నాథ పురం గ్రామాలలో నులి పురుగుల నిర్మూలన కొరకు వైద్య సిబ్బంది అవగాహన ర్యాలీని నిర్వహించారు.గురువారం జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలు,ప్రాథమిక,ప్రాథమికోన్నత పాఠశాలలు,కాలేజీ,ఆశ్రమ పాఠశాలలో వైద్య సిబ్బంది ప్రత్యేకంగా ఆల్బెండజోల్ మాత్రలు అందజేస్తారని అన్నారు.మాత్రలు అందని వారు ఎవరైనా ఉంటే వైద్య సిబ్బంది ఇంటికి వెళ్లి అందిస్తారని తెలిపారు.తల్లిదండ్రులు పిల్ల లందరిని పాఠశాలలకు పంపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటరమణ,కోటిరెడ్డి,శేఖర్, శ్రీనివాసరావు,ఏఎన్ఎంలు ఛాయాదేవి,రాజే శ్వరి,ఆశా కార్యకర్తలు అక్కమ్మ,రమణ,సరిత, చిలకమ్మ,నాగమణి,నాగలక్ష్మి,పాల్గొన్నారు.

## కల్కి కథ రాయడానికి ఐదేళ్లు పట్టింది

### దర్శకుడు నాగ్ అశ్విన్ వీడియో సందేశం



జూన్ 19/ అక్షరం న్యూస్:-

'భారతీయులకే కాదు... ప్రపంచంలోని అందరికీ సంబంధించిన కథలా 'కల్కి 2898 ఎ.డి' ఉంటుందని దర్శకుడు నాగ్ అశ్విన్ అన్నారు. మన పురాణాలతో ముడిపడిన ఈ సైన్స్ ఫిక్షన్ చిత్రాన్ని చూసి ప్రేక్షకులు ఎలా స్పందిస్తారో అని ఆత్రుతగా ఎదురు చూస్తున్నట్టు చెప్పారు. ప్రభాస్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న చిత్రమే 'కల్కి 2898 ఎ.డి'. దీపికా పదుకొణె కథానాయిక. అమితాబ్ బచ్చన్, కమల్‌హాసన్ కీలక పాత్రలు పోషించారు. వైజయంతీ మూవీస్ పతాకంపై సి.అశ్వనీదత్ నిర్మించారు. ఈ నెల 27న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ఈ కథా నేపథ్యాన్ని ఓ ప్రత్యేకమైన వీడియో ద్వారా పరిచయం చేశారు నాగ్ అశ్విన్. 'చిన్నప్పటి నుంచీ పౌరాణిక చిత్రాలంటే ఎంతో ఇష్టం. 'పాతాళ భైరవి', 'భైరవద్వీపం', 'ఆదిత్య 369'... ఇలా ప్రతి సినిమా విభిన్నమైనదే. హాలీవుడ్ నుంచి వచ్చిన 'స్టార్ వార్స్' చూసినప్పుడు కూడా 'చాలా బాగున్నాయి కానీ, ఇవి మన కథలు కావా? ఎప్పుడూ పాశ్చాత్య దేశాల నేపథ్యంలోనే జరగాలా?' అనిపించేది. మన పురాణాల్లో చదివిన గొప్ప యుద్ధం అంటే మహాభారతం. పెద్ద సంఖ్యలో గొప్ప పాత్రలు ఉంటాయి. కృష్ణావతారంతో అది ముగుస్తుంది. అక్కడి నుంచి కలియుగంలోకి ప్రవేశించినప్పుడు ఈ కథ ఇంకెలా వెళుతుందనే సృజనాత్మక ఊహతో ఈ కథ రాశా. కృష్ణుడి అవతారం తర్వాత దశావతారం కల్కి. కలియుగంలో ఎలా జరగబోతోంది, ఎలా జరగొచ్చు అనేది ఇందులో

చూపించాం. మనం చదివిన పురాణాలన్నింటికీ ఇదొక అంతిమ ఘట్టంలా ఉంటుంది. కలి అనే పాత్ర ప్రతి యుగంలోనూ ఉంటుంది. ఒక యుగంలో రావణుడిలా, మరో యుగంలో దుర్యోధనుడిలా.. ఇలా ఒకొక్క చోట ఒక్కో రూపం తీసుకుంటే, కలియుగానికి వచ్చేసరికి అది చివరి రూపం అనుకుంటే, అతనితో పోరాటం ఎలా ఉంటుందనే ఆలోచనతో ఈ కథ రాస్తూ వచ్చేసరికి ఐదేళ్లు పట్టింది' అంటూ ఆ వీడియోలో చెప్పుకొచ్చారు నాగ్ అశ్విన్.

## నులిపురుగుల నివారణపై అవగాహన ర్యాలీ

**- నేడు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ**




**నాగర్ కర్నూల్ జిల్లా/ తెల్కపల్లి/ జూన్ 19( అక్షరం న్యూస్):** జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం లో బాగంగా నేడు 1 సంవత్సరం వయస్సు నుండి 19 సంవత్సరాల వయసు లోపు వారికి ఉచితంగా ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేస్తున్నట్లు ఏ ఎన్ ఎం నిరంజనమ్మ తెలిపారు.బుధవారం మండల పరిధిలోని బొప్పెల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం . బొప్పెల్లి ఆలేరు గ్రామాల్లో జాతీయ నులి పురుగుల నివారణ మాత్రల పంపిణీ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యాభ్యాస సమయంలో శుభ్రత పాటించకుండా కలుషిత ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల శరీరంలో నులిపురుగులు,కొంకి పురుగులు,ఎలికా పాములు తయారైతాయని,వాటిని నివారణకు ఆల్బెండజోలు మాత్ర విశేషంగా పని చేస్తుందని అన్నారు.శరీరంలో నులి పురుగులు ఉండటం వల్ల విద్యార్థి ఏకాగ్రత,శ్రద్ధ, మానసిక,శారీరక పెరుగుదల, చురుకుదనం మందగిస్తాయని, పాఠశాలకు వెళ్లే హాజరు శాతం తగ్గుతాయని అన్నారు. నేడు అన్ని అంగన్వాడి కేంద్రాలు,ప్రాథమిక పాఠశాలలు,జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల లో ఆల్బెండజల్ మాత్రలు ఉచితంగా వేస్తామని అన్నారు. విద్యార్థులు ఈనెల 20 న హాజరు కాకుంటే తిరిగి 27 న మాత్రలు అందజేస్తామని అన్నారు.ప్రతి విద్యార్థి భోజనం చేసిన తర్వాతనే మాత్రను స్వీకరించాలని సూచించారు. .ఈ కార్యక్రమాల్లో ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరహరి సత్యం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలయ్య మణికంఠ కవిత రవి బొప్పెల్లి ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు సునీల్ తెలుగు ఉపాధ్యాయుడు శ్రీనివాస్ హిందీ ఉపాధ్యాయుడు శ్రీనివాస్.ఆశా కార్యకర్తలు సునిత సంతోష తదితరులు పాల్గొన్నారు .

## తైబజార్ వేలంపాట శనివారం రోజుకి వాయిదా



**పెద్దపల్లి టౌన్ జూన్ 19 అక్షరం న్యూస్ :** పెద్దపల్లి మున్సిపల్ తైబజార్ వేలం పాట 19వ తేదీన నిర్వహించాల్సి ఉండగా తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ తెలిపారు బుధవారం రోజున నిర్వహించాల్సిన తైబజార్ వేలం పాటలో రెండు దారఖాస్తులు మాత్రమే వచ్చినందున మున్సిపల్ ఆదాయం తగ్గే అవకాశం ఉందని రద్దు చేసినట్లు చెప్పారు తిరిగి ఈనెల 22న శనివారం నిర్వహించబడుతుందని మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ ప్రకటనలో తెలిపారు.

## అసలైన లబ్దిదారులకే ఇంటి స్థలాలను కేటాయించాలి...

**- తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసనకు దిగిన గ్రామస్థులు...**



**మహబూబాబాద్/కేసముద్రం/జూన్19/అక్షరం న్యూస్:** అసలైన లబ్ధిదారులకు ఇంటి స్థలాలను కేటాయించాలని తాసిల్దార్ కార్యాలయం ఎదుట భూక్యారం తండాకు చెందిన గ్రామస్తులు బుధవారం నాడు నిరసనకు దిగారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత 2008 సంవత్సరంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కేసముద్రం మండలం విలేజ్ కేసముద్రం శివారులోని 399 గల సర్వే నెంబర్ లో నిరుపేదలైన 36 మందికి 100 చదరపు గజాల ఇండ్ల పట్టాలను కేటాయించడం జరిగిందని తెలిపారు. కేటాయించిన వారిలో కొంతమంది ఇండ్లను నిర్మాణం చేసుకున్నారని,మరికొంతమంది గుడిసెలు వేసుకున్నారని పేర్కొన్నారు.కొన్ని రోజుల తర్వాత బీభత్సమైన గాలి తుఫానుల కారణంగా వేసుకున్న గుడిసెలు కూలిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. తర్వాత గద్దెనెక్కిన అప్పటి బీఆర్ఎస్ ఎమ్మెల్యే శంకర్ నాయక్ అట్టి స్థలంలో ఉన్న నిర్మాణాలన్నింటిని కూల్చివేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.దీంతో అధికారులు జెసిబి సహాయంతో నిర్మాణాలన్నింటినీ కూల్చి వేశారని తెలిపారు.మాకు కేటాయించిన స్థలంలో మల్లి 2016 సంవత్సరంలో ఇండ్లను నిర్మించడానికి వెళ్తే అధికారులు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అడ్డుపడుతున్నారని పేర్కొన్నారు.ఇదే గ్రామానికి చెందిన ఓ బిఆర్ఎస్ కార్యకర్త లోకాయుక్తకు వెళ్లి ఫిర్యాదు చేయడం వల్ల మీకు కేటాయించిన ఇండ్ల స్థలాలను రద్దు చేయడం జరిగిందని అధికారులు వెల్లడించారు.దింతో పలుమార్లు అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న ఫలితం లేదన్నారు.2023 సంవత్సరంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం 44 మంది అనర్హులకు మాకు కేటాయించిన స్థలాన్ని వారికి కేటాయించారని తెలిపారు.దింతో అసలైన లబ్ధిదారులందరూ కలిసి కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ధర్నాలు రాస్తారోకలు చేశామని పేర్కొన్నారు.పార్టీలకతీతంగా నిరుపేదలను గుర్తించి సెంటు భూమిలేని వారికి 399 గల సర్వే నెంబర్ లో ఇంటి స్థలాలను కేటాయించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మిట్టగడుపుల యాకూబ్,జాటోత్ రమేష్,ములావత్ నరేష్,భూక్య దేవేందర్,నూనావత్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేసముద్రంలో డిగ్రీ కళాశాల,అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి



**మహబూబాబాద్/కేసముద్రం/జూన్19/అక్షరం న్యూస్:** కేసముద్రం మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల అలాగే అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఎంసిపిఐయు పార్టీ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న అన్నారు.బుధవారం నాడు కేసముద్రం వ్యవసాయ మార్కెట్ యార్డులో ఎంసిపిఐయు పార్టీ ఆధ్వర్యంలో డిగ్రీ కళాశాల,అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని వాల్ పోస్టర్లను ఆవిష్కరించడం జరిగిందిఈ సందర్భంగా ఎంసీపీఐయు పార్టీ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ... విద్యార్థులకు విద్యను అభ్యసించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేసముద్రం మండల కేంద్రంలో డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని తెలిపారు.అదేవిధంగా ప్రజల ఆస్తుల రక్షణ నిమిత్తం అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వీటి సాధన కొరకు దశల వారీ పోరాటం చేపడతామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జాటోత్ బిచ్చ నాయక్,వేల్పుల వెంకన్న,అనుమాల రమేష్, వెంకన్న,వీరమ్మ,తార,రాజు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యుత్ సరఫరకు కృషి




**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ జూన్- 19( అక్షరం న్యూస్):** సెస్ పరిధిలో ని రైతులకు వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ కోసం మరిన్ని చర్యలు తీసుకుంటున్నామని ముస్తాబాద్ సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి అన్నారు బుధవారం ఇటీవల అకాల వర్షాలకు కూలిన విద్యుత్ స్తంభాల పునరుద్ధరణ, లూజువైర్ల మరమ్మత్తు లను సిబ్బంది నిర్వహిస్తున్న పనులను ఆయన దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ప్రజలు కొంత సంయమనం పాటించాలని, గ్రామస్థాయి నాయకులు తమ సహాయ సహకారాలు అందిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.గాలికి తెగిపోయిన విద్యుత్ వైర్లు, కూలిపోయిన స్తంభాల ఏర్పాటు పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేశామని,ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పనులను పూర్తిచేసి వీలైనంత త్వరగా విద్యుత్ సరఫరాను సాధారణ స్థితికి తీసుకువచ్చామన్నారు తెలిపారు.నిరంతరం పనిచేస్తున్న విద్యుత్ సిబ్బందికి ప్రజలు సహకరించాలని కోరారు వీరితో పాటు కాంగ్రెస్ నాయకులు దీటి నర్సింలు, సద్ది మధు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# నీట్ పరీక్షను రద్దు చేసి వైద్య విద్యార్థులకు న్యాయం చేయాలి





**- నీట్ అవకతవకలపై కేంద్ర ప్రభుత్వం మౌనం వహించడాన్ని నిరసిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం...**
**- బి. అజయ్ సారధి రెడ్డి సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్...**

**మహబూబాబాద్ /గార్ల /జూన్ 19/అక్షరం న్యూస్:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో నీట్ అవకతవకలపై విచారణ జరిపాలని కోరుతూ మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం ముందట సిపిఐ ఆధ్వర్యంలో నిరసన ఆందోళన చేసి, కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు..అనంతరం సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి. అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ, జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష నీట్ అవకతవకలపై ప్రధాని మోడీ ఎందుకు మౌనం వహిస్తున్నారన్నారు. దేశంలో విద్యార్థులకు అన్యాయం జరుగుతుంటే మౌనం వెనుక మతలబు ఏమిటో అని అన్నారు. బీహార్,గుజరాత్ రాష్ట్రాలలో జరుగుతున్న అవకతవకలపై కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం విడ్డూరం అని నేషనల్ టెస్టింగ్ అకాడమీ ఎన్ టీ ఏ స్పందించకపోవడం బాధాకరమన్నారు. వైద్య విద్యార్థుల, అన్యాయం అవగతవకలపై ప్రధాని మౌనం విడాలని,సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని, హర్యానా రాష్ట్రంలో ఒకే రూమ్ లో ఉన్న పదిమంది విద్యార్థులకు ఒకే ర్యాంకులు రావడం వెనుక పేపర్ లీక్ అయిందా అని అనుమానాలు తలెత్తుతున్నాయి అన్నారు. వీటన్నింటిపై సమగ్ర విచారణ జరిపి వైద్య విద్యార్థులకు న్యాయం చేయాలన్న డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా విద్యార్థులు రోడ్లపైకి వచ్చి బిజెపి ప్రభుత్వాన్ని నిలదీయాలని పిలిపించారు. తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష రాసిన 1,40 000 మంది విద్యార్థుల పై రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు కేంద్రాన్ని గట్టిగా నిలదీయాలని కోరారు న్యాయ విచారణ జరిపించేంతవరకు సిపిఐ పోరాటం చేస్తుందన్నారు. రేపు కూడా మహబూబాద్ జిల్లా వ్యాప్తంగా సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తున్నట్లు సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి తెలిపారు. ఈ ఆందోళన కార్యక్రమంలో పెరుగు కుమార్, చింతకుంట్ల వెంకన్న, బానోతు లింగ్యా నాయక్, జలగం ప్రవీణ్ మహమూద్,ఆబోతు అశోక్, మేక వెంకటేష్, మంద శంకర్, గాదం శ్యాంప్రసాద్,భారత రమేష్,తండా శ్రీనాథ్, నక్క నాగార్జున,నిధిగొండ సత్యం, రాగం మల్లయ్య, మెతుకు కుమార్, కార్తీక్, హర్షవర్ధన్, వికాస్,సాయి, బిచ్చ,రవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు గూడు కల్పించే భాధ్యత సిపిఐదే..

**- దళారులు, పైరవీకారుల పట్ల లబ్ధిదారులు అప్రమత్తంగా ఉండాలి**
**- పాత కొత్తగూడెం లోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇండ్ల స్థలాలను సందర్శించిన సిపిఐ నాయకులు, కౌన్సిలర్ల బృందం**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జూన్.19/ అక్షరం న్యూస్ :** కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని పాత కొత్తగూడెంలో పేదలకు కేటాయించిన ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపులో అర్హతపొందిన లబ్ధిదారులు అపోహపడొద్దని, పెదలు, అర్హులైన లబ్ధిదారులకు పాత కొత్తగూడెంలో కేటాయించిన స్థలాల్లో స్వేచ్ఛగా ఇండ్ల నిర్మాణం చేపట్టుకోవచ్చని సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి, మున్సిపల్ కౌన్సిలర్ కంచర్ల జమలయ్య తెలిపారు. ఈ మేరకు పాత కొత్తగూడెంలోని పేదలకు కేటాయించిన ఇండ్ల స్థలాల ప్రాంతాన్ని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను సిపిఐ నాయకులు, కౌన్సిలర్ల బృందం బుధవారం సందర్శించింది. ఈ సందర్భంగా జమలయ్య మాట్లాడుతూ కొందరు దళారులు, పైరవీకారులు లబ్దిదారుల్లో అపోహలు సృష్టించి లబ్ది పొందేందుకు ప్రయత్నిస్తున్నారని, వీరిపట్ల లబ్ధిదారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పేదలకు కేటాయించిన ఇండ్ల స్థలాల్లో మౌలిక వసతులు కల్పించేందుకు స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కృషి చేస్తున్నారని, త్వరలో అందుకు సంబంధించిన పనులు ప్రారంభం అవుతాయని అన్నారు. ఇండ్ల స్థలం మంజూరు కాబడిన లబ్దిదారులకు ప్రత్యేక కోటా క్రింద ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యేలా ప్రభుత్వంపై వత్తిడి తెస్తున్నట్లు తెలిపారు. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పూర్తి చేసి లబ్దిదారులకు అప్పగించేందుకు ఎమ్మెల్యే కృషిచేస్తున్నారని, ఇప్పటికే సంబంధిత శాఖ అధికారులు, మంత్రి, ముఖ్యమంత్రితో సంప్రదించిపులు జరిపారని తెలిపారు. ప్రతినిధి బృందంలో కౌన్సిలర్లు భూక్య శ్రీనివాస్, మునిగడప పద్మ, ధర్మరాజు, బోయిన విజయ్ కుమార్, పి.సత్యనారాయణ చారి, నాయకులు మునిగడప వెంకటేశ్వర్లు, యూసూఫ్, నేరెళ్ల శ్రీనివాస్, నేరెళ్ల రమేష్, గౌని సురేష్, నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, రామారావు, గడ్డం ప్రభాకర్, జలీల్, కొత్తూరు రవి, పలువురు లబ్ధిదారులు ఉన్నారు.

# నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా చర్యలు




**- రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు**
**- పాఠశాల నుంచి విశ్వవిద్యాలయం వరకు అవసరమైన సంస్కరణలు**
**- 30 కోట్లతో 478 పాఠశాలలో మౌలిక వసతుల కల్పన**
**- స్థానిక యువతకు ఉపాధి కల్పించే దిశగా ప్రత్యేక కార్యాచరణ**
**- మంథని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాలలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఐటీ పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి**

**పెద్దపల్లి, ప్రతినిధి జూన్ -19 అక్షరం న్యూస్:** పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు.ద బుధవారం రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మంథని పట్టణంలో ఉన్న జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి పాల్గొన్నారు. సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆసాంతం మంత్రి పరిశీలించారు. పాఠశాలలో ఉన్న తరగతి గదులు, లంచ్ రూమ్, స్పోర్ట్స్ వింగ్, ల్యాబ్, గ్రంథాలయం, టాయిలెట్స్ ను మంత్రి తనిఖీ చేశారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన మౌలిక వసతుల కల్పన పనుల వివరాలను మంత్రి ఆరా తీశారు. అనంతరం అక్కడ నిర్వహించిన కార్యక్రమంలో లిమంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ,లి ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక అవసరాలు కల్పించే దిశగా ప్రభుత్వం ఏర్పాటు అయిన వెంటనే ప్రత్యేక దృష్టి సారించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో చర్యలు తీసుకున్నామని అన్నారు. పాఠశాల నుంచి విశ్వవిద్యాలయం వరకు విద్యకు సంబంధించిన ప్రతి అంశంలో తెలంగాణ రాష్ట్రం దేశంలో ముందంజలో ఉండాలని, దానికి అవసరమైన సంస్కరణలు తీసుకుని వచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

పాఠశాలల పునః ప్రారంభానికి ముందే అవసరమైన మౌలిక వసతులు కల్పించి రూపురేఖలు మార్చే దిశగా కృషి చేశామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం కోసం కలెక్టర్ నుంచి పాఠశాల సిబ్బంది వరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ప్రభుత్వ పాఠశాలల పనితీరును కలెక్టర్ రెగ్యులర్ గా సమీక్షించాలని మంత్రి సూచించారు. పిల్లల పై అధికంగా శ్రద్ధ వహించే తల్లులకే ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ బాధ్యతలు అప్పగించాలని నిర్ణయించిన ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఏర్పాటు చేసిందని అన్నారు.

మహిళా సాధికారత మాటలకే పరిమితం కాకుండా చేతలు కూడా ఉండాలనే ఉద్దేశంతో మన ప్రభుత్వం పని చేస్తుందని, అందులో భాగంగా ఆర్టిసి బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం, మహిళా సంఘాల సభ్యులచే ఏర్పాటు చేసిన అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ, మౌలిక వసతుల కల్పన అప్పగించామని అన్నారు.అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు ప్రభుత్వ పాఠశాలలో కల్పించిన మౌలిక వసతులు, ప్రభుత్వ పాఠశాలలో అందుబాటులో ఉన్న అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులను పరిశీలించిన తర్వాత మన జిల్లాలో ప్రస్తుత సంవత్సరం 984 మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాల నుంచి వచ్చి ప్రభుత్వ పాఠశాలల్లో చేరడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమ విద్యా బోధన కొనసాగిస్తున్నామని, అర్హత కలిగిన టీచర్ లందరికీ పదోన్నతులు కల్పిస్తామని అన్నారు.

పాఠశాలల్లో చదివే విద్యార్థులందరు మా పిల్లలే అని భావించి వారికి అవసరమైన క్రీడా పరికరాలను ఏర్పాటు చేసి, బుధవారం స్పోర్ట్ యూనిఫాంతో పాఠశాలకు హాజరయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్న ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన చాలా మంది గొప్ప స్థానాలకు చేరుకున్నారని, ప్రస్తుతం మన సమావేశంలో ఉన్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, పోలీస్ అధికారులు, తామంతా ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నారని, చిన్నారులందరిని గొప్ప మానవ వనరులుగా తీర్చిదిద్దే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి పేర్కొన్నారు.

విద్యార్థులు తాము నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని, ప్రభుత్వం తరపున అన్ని రకాల వసతులు కల్పించడం జరుగుతుందని అన్నారు. పాఠశాల ఉన్నత తరగతులకు డిజిటల్ తరగతులు ఏర్పాటు చేశామని అన్నారు. పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉంచాలని మంత్రి సూచించారు. 30 కోట్ల నిధులతో 478 ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన పనులు చేపట్టి, 99 శాతం పనులు పూర్తి చేశామని అన్నారు. మహిళా సంఘాల ద్వారా విద్యార్థులకు ఏకరూప దుస్తులు కుట్టించి అందిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో గ్రంధాలయాల అభివృద్ధికి డిజిటల్ లైబ్రరీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. పాఠశాల ఆవరణలో పచ్చదనం పెంచే విధంగా ఉపాధ్యాయులు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని మంత్రి సూచించారు. మార్కెట్ లో వచ్చే కొత్త కోర్సులు, ట్రెండ్స్ నైపుణ్యాలు విద్యార్థులకు అందించడం కోసం ఐటిఐ లను ఆధునీకరిస్తున్నామని అన్నారు. 65 అడ్వాన్స్ లెర్నింగ్ కేంద్రాలను దాదాపు 2234 కోట్ల రూపాయలు, టాటా కంపెనీ సౌజన్యంతో ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. కాటారం ఐటిఐ ఆధునీకరణ కోసం 6 కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభించడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం ఉన్న విద్యార్థులంతా భవిష్యత్తులో నేను సెల్యూట్ చేసే స్థాయికి చేరుకోవాలని మంత్రి పేర్కొన్నారు.

పరిశ్రమల శాఖ మంత్రి గా స్థానిక యువతకు ఉపాధి కల్పించేలా కోకో కోలా అనే బహుళ జాతి కంపెనీ తీసుకోని వస్తున్నామని అన్నారు. చిన్న సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమలు తీసుకోని వచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఒక చిన్న ఐటీ సంస్థ సైతం అతి త్వరలో మంథనిలో ఏర్పాటు కాబోతుందని, 50 మంది యువతకు నెల రోజుల లోపు ఉపాధి కల్పుతుందని అన్నారు. జాబ్ క్యాలెండర్ ప్రకటించి ప్రభుత్వ కాలనీలను పూర్తిస్థాయిలో భర్తీ చేస్తామని, అదే సమయంలో ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రైవేట్ రంగ సంస్థల్లో ఉపాధి అవకాశాలు మన యువకులకు వచ్చేలా అవసరమైన నైపుణ్యం అందజేస్తామని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి గత సంవత్సరం కంటే ప్రస్తుత సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం పెరిగిందని, విద్యార్థులు రెగ్యులర్ గా పాఠశాల తరగతి గదులకు హాజరయ్యేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రస్తుతం బడి బాట కార్యక్రమం ద్వారా చాలా మంది పిల్లలు ప్రైవేట్ పాఠశాలల నుంచి మన ప్రభుత్వ పాఠశాలల్లో జాయిన్ అయ్యారని, వీరందరి విద్యా ప్రమాణాలపై శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

ప్రస్తుత విద్యా సంవత్సరంలో రాబోయే పదవ తరగతి పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణతతో పాటు ఎక్కువ మంది విద్యార్థులకు 9.5 జీపీఏ కంటే ఎక్కువ గ్రేడ్ వచ్చే విధంగా ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. ఉన్నత తరగతి విద్యార్థులకు ప్రస్తుత సంవత్సరం నుంచి స్పోకెన్ ఇంగ్లీష్ పై ప్రత్యేక శిక్షణ అందిస్తామని అన్నారు.

పాఠశాల ప్రారంభ సమయానికే విద్యార్థులందరికీ పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, ఏక రూప దుస్తులు పంపిణీ సిద్ధం చేశామని అన్నారు. పాఠశాలలో చదివే విద్యార్థుల తల్లి తండ్రులతో అమ్మ ఆదర్శ కమిటీని ఏర్పాటు చేశామని, ఈ కమిటీ ద్వారా పాఠశాల నిర్వహణ , వసతుల కల్పన పనులు చేపట్టామని అన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో జరిగే పేరెంట్ టీచర్స్ మీటింగ్ లు మరింత సమర్థవంతంగా నిర్వహించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నా మని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో కల్పించిన మౌలిక వసతులనువినియోగిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని, ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు.

కార్యక్రమంలో పాల్గొన్న లిస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ మాట్లాడుతూ,లి అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన మేర టాయిలెట్ల నిర్మాణం, త్రాగునీటి సరఫరా పనులు, మైనర్ మరమ్మత్తులు, విద్యుద్దీకరణ పనులు పూర్తి చేశామని అన్నారు. 10వ తరగతి విద్యార్థులపై గత సంవత్సరం పెట్టిన శ్రద్ధ కారణంగా ప్రభుత్వ పాఠశాలలో ఉత్తీర్ణత శాతం పెరిగిందని, ప్రభుత్వ ఆదేశాల మేరకు మహిళా సంఘాల ద్వారా విద్యార్థులకు ఏకరూప దుస్తులు కుట్టి పంపిణీ చేస్తున్నామని, విద్యార్థులకు పాఠ్యాంశాలు మెరుగైన విధానంలో బోధించేందుకు ఉపాధ్యాయులకు అవసరమైన శిక్షణ అందించామని అన్నారు.

అనంతరం 10వ తరగతి ఫలితాలలో 10/10 జీపీఏ సాధించిన పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులను మంత్రి అభినందిస్తూ సన్మానించారు. విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులను మంత్రి పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి వి.హనుమా నాయక్, ఎంపీపీ కొండా శంకర్, జడ్పిటిసి టి.సుమలత, మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పి.రమ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎమ్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, డి ఆర్ డి ఓ రవీందర్ రాథోడ్, మంథని మున్సిపల్ కమిషనర్ జి.మల్లికార్జున స్వామి, జెడ్పీ సీఈవో నరేందర్, తహసిల్దార్, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ బీ.రజినీ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609